RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 72 | మంగళవారం, ఏప్రిల్ 16, 2024 | పేజీలు : 4

## బిజెపిలోకి నటి శోభన

తిరువనంతపురం: బిజెపి నుంచి పోటీ చేస్తున్న రాజీవ్ చంద్ర శేఖర్ కు నటి శోభన మద్దతు తెలిపారు. కర్నాటక నుంచి రాజ్యసభకు నామినేట్ అయిన రాజీవ్ చంద్రశేఖర్ ఈసారి తిరువనంతపురం నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన కాంగ్రెస్ సీనియర్ నేత, ఎంపీ శశథరూర్, సిపిఐ అభ్యర్థి పన్నయన్ రవీంద్రన్ లతో తలపడబోతున్నారు. ఈ నెల 26న కేరళలో లోక్ సభ ఎన్నికలు జరుగనున్నాయి. కేరళలో ఏప్రిల్ 15న(సోమవారం) ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించనున్నారు. పలుచోట్ల బహిరంగ సభలు, రోడ్ షోలు నిర్వహించబోతున్నారు. బిజెపి అభ్యర్థికి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించనున్నారు.

## సుప్రీంకోర్టులో ఢిల్లీ సీఎంకు చుక్కెదురు..!

### ఈడీకి నోటీసులు జారీ చేసిన ధర్మాసనం..



న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మద్యం పాలసీ కేసులో సత్వర ఉపశమనం కల్పించేందుకు నిరాకరించిన సర్వోన్నత న్యాయస్థానం.. ఈడీకి నోటీసులు జారీ చేసింది. ఈ నెల 24లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. కేసు విచారణను 29న విచారణ జరుపనున్నది. సుప్రీంకోర్టులో అరవింద్ కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొనకుండా కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారని ఆరోపించారు. కేసు తదుపరి విచారణను వేగవంతం చేయాలని కోరారు. అయితే ఈ నెల 29లోపు విచారణ జరపలేమని కోర్టు తెలిపింది. ఈ నెల 19న విచారణకు జాబితా చేయాలని కేజ్రీవాల్ తరఫు న్యాయవాది కోరగా.. ధర్మాసనం ఇందుకు నిరాకరిస్తూ 29న విచారణకు జాబితా చేసింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం కేజ్రీవాల్ పిటిషన్‌ను విచారించనుంది. మద్యం పాలసీ కుంభకోణంలో తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా ఉపశమనం కల్పించేందుకు కోర్టు నిరాకరించింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మద్యం పాలసీ కేసులో మార్చి 21న అరవింద్ కేజ్రీవాల్ అరెస్టయిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆయన జ్యుడీషియల్ కస్టడీలో తిహార్ జైలులో ఉన్నారు.

## రుణమాఫీ చేస్తాం..

# అధైర్యపడొద్దు



హైదరాబాద్: తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండడంతో ఇప్పటికే ఆయా పార్టీలు గెలుపే లక్ష్యంగా ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ సందర్భంగా నారాయణపేటలో కాంగ్రెస్ పార్టీ జనజాతర బహిరంగ సభ నిర్వహించింది. ఈ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫి చేస్తామని ఆయన చెప్పారు. రైతులు అధైర్య పడొద్దు.. ఆగస్టు కల్లా రూ. 2లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే ఏడాది నుంచి రైతులకు ధాన్యంపై రూ. 500 బోనస్ ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఎన్నికల అయిపోయిన తర్వాత నారాయణపేటలో అండర్ గ్రౌండ్ డ్రేనేజిని తీసుకొస్తామ తెలిపారు. దొరలకు, పెత్తందారులకు కాకుండా బీసీలు, సామాన్యులకు కాంగ్రెస్ ఎంపీ టికెట్లు ఇచ్చిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. 'రాష్ట్రంలో 10% జనాభా ఉన్న ముదిరాజ్లకు కేసిఆర్ ఒక్క టికెట్ కూడా ఇవ్వలేదు అని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ముదిరాజ్లను బీసీ–D నుంచి బీసీ–A గ్రూప్లోకి మార్చేందుకు ప్రయత్నిస్తాం అని హామీ ఇచ్చారు. మంచి లాయర్లను పెట్టి సుప్రీంకోర్టులో కేసు గెలిచేలా పోరాడుతాం. 15 ఎంపీ సీట్లను గెలిపిస్తే ముదిరాజ్ బిడ్డను మంత్రిని చేస్తా' అని ప్రకటించారు. ఆగస్ట్ 15 తారీకు లోపల రైతులకు 2 లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతా అని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## 14 వాగ్ధానాలతో...

# బిజెపి మేనిఫెస్టో



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల కోసం అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ (బిజెపి) ఆదివారం తమ ఎన్నికల ప్రణాళికను విడుదల చేసింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతి నేపథ్యంలో తమ మేనిఫెస్టోను వెలువరిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సంకల్ప్ పత్ర పేరిట ఈ ఎన్నికల ప్రణాళిక పత్రాన్ని ప్రజల ముందుకు తీసుకువచ్చారు. మేనిఫెస్టోకు మోడీ కి గ్యారంటీ అనే శీర్షిక పెట్టారు. బిజెపి ప్రధాన కార్యాలయంలో జరిగిన పమేనిఫెస్టో విడుదల కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ, పార్టీ అధ్యక్షులు జెపి నడ్డా, ఈ ఎన్నికల పత్రం రూపకల్పన కమిటీ ఛైర్మన్ రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇతర నేతలు హాజరయ్యారు.

2వ పేజీ లో...

## కవితకు మరో 9 రోజులు...

# జ్యుడిషియల్ కస్టడీ



ఢిల్లీ: ఢిల్లీ లిక్కర్ కేసులో ఎంఎల్‌సి కవితకు 23 వరకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు జ్యుడిషియల్ కస్టడీ విధించింది. 14 రోజుల జ్యుడిషియల్ కస్టడీ ఇవ్వాలని సిబిఐ కోరింది. తొమ్మిది రోజుల కస్టడీకి ట్రయల్ కోర్టు అనుమతి ఇచ్చింది. కవిత కస్టడీ ముగియడంతో ఇవాళ కోర్టులో ఆమెను సిబిఐ హాజరు పరిచింది. దీంతో విచారణ అధికారుల తీరుపై కవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది సిబిఐ కస్టడీ కాదని, బిజెపి కస్టడీ అని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. బయట బిజెపి వాళ్లు మాట్లాడిందే లోపల సిబిఐ వాళ్లు అడుగుతున్నారని, రెండేళ్ల నుంచి అడిగిందే అడుగుతున్నారని, కొత్తగా అడిగేది ఏం లేదన్నారు. లిక్కర్ పాలసీ మనీ లాండరింగ్ కేసులో మార్చి 15న కవిత అరెస్టు అయిన విషయం తెలిసిందే. పది రోజులు ఇడి కస్టడీలో ఉండగా 14 రోజుల పాటు తీహార్ జైల్లో ఉన్నారు. గత మూడు రోజుల నుంచి సిబిఐ అధికారులు కవితను విచారిస్తున్న విషయం విధితమే.

## జయశంకర్ జిల్లాపై ఐజీ రంగనాథ్ స్పెషల్ నజర్



భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు శాఖలో జరుగుతున్న సంఘటనలపై మల్టీ జోన్ 1 ఐజి రంగనాథ్ ప్రత్యేక దృష్టి పెట్టారు. పోలీసుల పనితీరు పై వస్తున్న ఆరోపణలు తన దృష్టికి వెళ్లిన వెంటనే తక్షణమే స్పందిస్తూ బాధ్యులపై శాఖ పరమైన చర్యలకు అదేశిస్తున్నారు. ఇటీవల మొగుళ్లపల్లిలో ఓ రౌడి షీటర్ జన్మదిన వేడుకలు ఠాణాలో జరుపగా వెంటనే స్పందించి సంబంధిత ఎస్సై పై శాఖాపరమైన చర్యలు చేపట్టి ఆసిఫాబాద్ జిల్లాకి బదిలి చేశారు.
తాజాగా సోమవారం మహాదేవ పూర్ లో జరిగిన ఘటనపై స్పందించి సంబంధిత ఎస్సై ప్రసాద్ ను వీఆర్ కు బదిలీ చేయగా , హెడ్ కానిస్టేబుల్ సోయం శ్రీనివాస్ ను సస్పెండ్ చేశారు.

## ఈ నియోజకవర్గంలో...

# బీజేపీకి షాక్

### హస్తం గూటికి కీలక నేత



హైదరాబాద్: ఎంపీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మెదక్ పార్లమెంటు పరిధిలోని బీజేపీ పార్టీకి షాక్‌లు తగులుతున్నాయి. పార్టీకి చెందిన కీలక నేతలు పార్టీని వీడి ఇతర పార్టీల్లోకి వెళ్తున్నారు. పార్టీని వీడవద్దని బీజేపీ నేతలు చేస్తున్న బుజ్జగింపులు అసలు వర్క్ అవుట్ కావడం లేదు. దేశ వ్యాప్తంగా బీజేపీ గెలవాలని విశ్వప్రయత్నం చేస్తుంది. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్?లో బీజేపీ పార్టీకి గట్టి షాక్ తగిలింది. బీజేపీ పార్టీకి చెందిన కీలక నేత కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీజేపీ పార్టీ నేతలు షాక్?కి గురైయ్యారు. సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న పులి మామిడి రాజు కమలం పార్టీకి గుడ్ బై చెప్పి.. హస్తం గూటికి చేరారు. పులిమామిడి రాజు శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డితో కలిసి వెళ్లిన పులి మామిడి రాజుకు కాంగ్రెస్ కండువా కప్పి సీఎం రేవంత్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు.
సంగారెడ్డి బీజేపీ పార్టీ ఇంచార్జ్?గా ఉన్న పులిమామిడి రాజు కాంగ్రెస్‌లో చేరడంతో సంగారెడ్డి సెగ్మెంట్‌తో పాటు జిల్లాలో కూడా బీజేపీపై తీవ్ర ప్రభావం పడుతుంది అని, ఆ పార్టీ వర్గాలు చెబుతు న్నాయి. మరో వైపు బీసీ సామాజిక వర్గంలోని ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి పులిమామిడి రాజు.. సంగారెడ్డిలో బీజేపీకి ముఖ్య నాయకుడిగా పేరుంది. రాజు ఆ పార్టీని వీడడం బీజేపీకి నష్టమే అని అంటున్నారు సీనియర్ లీడర్లు. పులిమామిడి రాజు బీజేపీ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతారు అని ఎవరు ఉహించలేదంటున్నారు. ఇంత సడన్?గా ఆయన కాంగ్రెస్ పార్టీలో ఎందుకు చేరారు అనేది ఎవరికి అర్థం కావడం లేదు. పులిమామిడి రాజు సొంత ఊరు సంగారెడ్డి జిల్లా సదశివపేట శనివారం మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ఉదయం సదశివపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదే రోజు పులిమామిడి రాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు ప్రచారంలో ఉన్న నేపథ్యంలో రాజు ఇంట్లోనే ఉదయం రఘునందన్ రావుకి టిఫిన్ ఏర్పాట్లు ఉన్నాయని బీజేపీ నేతలు రఘునందన్?కి చెప్పారు. రఘునందన్ ఉదయం ప్రచారం ముగించుకొని పులిమామిడి రాజు ఇంటికి బయలుదేరగా అప్పటికే పులిమామిడి రాజు అందుబాటులో లేరు. కట్ చేస్తే అదే రోజు మధ్యాహ్నం హైదరాబాద్ లో సీఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎంపీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. సంగారెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్?గా ఉన్న పులిమామిడి రాజు కాంగ్రెస్‌లో చేరడం అనేది బీజేపీ పార్టీకి పెద్ద షాక్ అనే చెప్పాలి.

## బిఆర్ఎస్‌కు ఓటేస్తే మురికిలో వేసినట్టే: కిషన్ రెడ్డి



హైదరాబాద్: బిఆర్ఎస్‌కు ఓటేస్తే మురికిలో వేసినట్టేనని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేపట్టామన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా, రైతు కూలీలకు రూ. 12 వేలు, వరికి రూ. 500 బోనస్, పంట నష్టపోయిన రైతులకు రూ. 25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు ప్రస్తుతం లీడర్ లేదని, వాళ్ల కూటమికి టెంట్ లేదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ వచ్చినా, సచ్చినా పోయేదేంలేదని ఆయన చురకలంటించారు.

## సంపాదకీయం

# విప్లవ నిర్మాణ సూత్రకారుడు...

కొండపల్లి సీతారామయ్య గొప్ప మార్క్సిస్టు – లెనినిస్టు. ఆయన భారత కమ్యూనిస్టు విప్లవోద్యమ నిర్మాత. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు–లెనినిస్టు) మహోన్నత నాయకులు. శ్రామికవర్గ విప్లవ సారథి. భారత ప్రజాస్వామిక విప్లవ సుదీర్ఘ కాలంలో ఆయన మార్క్సిజం–లెనినిజం మావో ఆలోచనా విధానాన్ని మన దేశ నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించి నక్సల్బరీ విప్లవ పథాన్ని కాంతివంతం చేశారు. రివిజనిజాన్ని తిప్పికొట్టి ప్రజాపంథా ఆధారంగా విప్లవాచరణను సుసంపన్నం చేశారు. ఆయన సిద్ధాంత రాజకీయ రంగంలో అవిరళ కృషి జరిపారు. మన దేశం ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినీ చర్చించారు. ఆకలి, పేదరికం, నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, కుల సమస్య, జాతుల పోరాటాలు, కార్మిక సంఘాలు మొదలుకొని పాక్షిక పోరాటాలు, భారత ప్రజాస్వామిక విప్లవ వ్యూహం ఎత్తుగడలు, అంతర్జాతీయ పరిస్థితి, ప్రపంచ ఆర్థిక సంక్షోభం, పార్టీ నిర్మాణం వరకు అనేక సమస్యలను చర్చించి వాటిని మార్క్సిజం వెలుగులో విశ్లేషించారు. కొత్త విధానాలను, నిర్మాణ సూత్రాలను ఆవిష్కరించారు. మహోజ్వలమైన తెలంగాణ పోరాటకాలంలో ఆయన రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ అత్యున్నత నాయకత్వ కమిటీలో ఉండి ఉద్యమాన్ని నడిపారు. దేశం మొత్తంలోనే అత్యధిక పార్టీ సభ్యత్వం కలిగిన కృష్ణా జిల్లాకు కార్యదర్శిగా బాధ్యతల్ని నిర్వహించటం ప్రత్యేకించి పేర్కొనదగింది. అపుడు ఆయన కొన్ని వ్యాసాలు మాత్రమే రాశారు. గ్రామసీమలలో ఐక్య సంఘటన, వలంటీర్ల శిక్షణలపై ఆయన వ్యాసాలు ప్రచురితమయ్యాయి. కె.ఎస్ రచనా వ్యాసంగం నక్సల్బరీ పోరాటకాలం నుంచే ప్రధానంగా ఆరంభమయింది. అప్పటి నుంచి ఆయన విస్తృతంగా రచనలు చేశారు. సత్యప్రసాద్, ప్రభాకర్‌రెడ్డి, భాస్కర్, కృష్ణమూర్తి, విశ్వేశ్వరయ్య వంటి పలు కలం పేర్లతో ఆయన అనేక వ్యాసాలు రాశారు. ఇవి 'పిలుపు', 'క్రాంతి' పత్రికలలో అచ్చయ్యాయి. ఆయన రచనలలో అత్యధిక భాగం పార్టీ డాక్యుమెంట్స్, సర్క్యులర్స్ రూపంలోనే ఉన్నాయి. అవన్నీ గతంలో ప్రచురించబడి రహస్యంగా సర్క్యులేట్ అయ్యాయి. భారత కమ్యూనిస్టు పార్టీ (మా–లె) ఆంధ్ర రాష్ట్ర కమిటీ పేరుతోనో, కేంద్ర కమిటీ పేరుతోనో అవి పార్టీ కేడర్‌కు అందాయి. పార్టీ శ్రేణులు వాటిని విస్తృతంగా అధ్యయనం చేశారు. ఇంకా ఆయన జైలు జీవితం గడిపినపుడు అనేక లేఖలు రాశారు. కొండపల్లి సీతారామయ్య అద్భుతమైన రచయిత. ఆయన శైలి విలక్షణమైనది. పది లైన్లతో కూడుకున్న ఒక పేరాలో ఒకే వాక్యం ఉన్నా, అది సూటిగా చాలా స్పష్టంగా ఎలాంటి గందరగోళానికీ, సంక్లిష్టతకూ తావు లేకుండా ఉండేది. భావంలో ఉన్న స్పష్టత వల్లనే పాఠకులు ఆయన రచనల్ని సులభంగా ఆకళింపు చేసుకునేవారు. సాధారణ కార్మికులకు సైతం అవి సుబోధకమయ్యేవి. అవసరమైన చోట సామెతలను వాడుతూ ఆయన చేసిన వాదనలు అందరినీ ఒప్పించేవి. వివిధ కోణాల నుంచి సమస్యను తడిమి, సమస్య పూర్వాపరాలను వివరించి నాటి పరిస్థితులను విప్పి చెప్పి సమగ్రమైన అవగాహనను కలిగించేవారు. ఆయన మార్క్సిస్టు విషయ పరిజ్ఞానం అద్వితీయమైనది. కొండపల్లి సీతారామయ్య రచనలన్నింటినీ సేకరించి వాటిని మొదట వరస తేదీల వారీగా కూర్చి ఒక జాబితా ఏర్పరిచాం. అవి 3,500 పేజీలకు మించి ఉన్నాయి. భారత కమ్యూనిస్టు పార్టీ (మా–లె) చరిత్రకు సంబంధించిన ముఖ్యమైన వివిధ కాలాలను లేదా పీరియడ్స్‌ను పరిగణనలోకి తీసుకుని ఆయన రచనల్ని వేరు చేసినపుడు అవి పది సంపుటాలుగా రూపొందాయి. కె.ఎస్. మెమోరియల్ కమిటీ ఆ పది సంపుటాలను ప్రచురిస్తోంది. భారత విప్లవోద్యమ అనుభవసారమే కె.ఎస్. రచనలు. సుదీర్ఘమైన తన విప్లవ జీవితానుభవాన్నంతా ప్రోదిచేసి

# విద్యార్థుల నిగూఢంగా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే విధంగా విశ్వవిద్యాలయాలు ముందుకు సాగాలి : గవర్నర్ రాధాకృష్ణన్











**శామీర్ పేట, (గరుడ వార్త) :** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే విధంగా విశ్వవిద్యాలయాలు ముందుకు సాగాలని రాష్ట్ర గవర్నర్ సి పి రాధాకృష్ణన్ ఆకాంక్షించారు. శామీర్ పేట మండలం పరిధిలోని లియోనియా రిసార్ట్స్ లో ఇక్ఫాయ్ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ ల మూడు రోజులపాటు జరిగే జాతీయ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ దేశంలోని విశ్వవిద్యాలయాలు విద్యార్థుల ప్రతిభకు సాన పెట్టి వారిని పోటీ ప్రపంచంలో విజయం సాధించేలా తీర్చిదిద్దాలని సూచించారు. దేశాభివృద్ధికి తోడ్పడుతున్న విద్యారంగానికి వైస్ ఛాన్సర్లు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. దేశంలోని ఉన్నత విద్యకు సంబంధించి నిరంతర మార్పులు, చేర్పులు చేసేందుకు కృషి చేస్తున్న ఏఐయు సంస్థను గవర్నర్ అభినందించారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన "వికసిత్ భారత్" ప్రణాళికను సాధికారం చేసే దిశగా విశ్వవిద్యాలయాలు కృషి చేయాలని గవర్నర్ ఆకాంక్షించారు. ఈ సదస్సులో దేశంలోని వివిధ ప్రాంతాల విశ్వవిద్యాలయాలకు చెందిన దాదాపు 500 మంది వైస్ ఛాన్సర్లు హాజరయ్యారు. ఈ సదస్సులో 78 మంది విద్యావేత్తలు కలిసి రచించిన పలు పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ చైర్మన్ జి డి శర్మ, ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ న్యూ ఢిల్లీ చైర్మన్ టిజి. సీతారాం, అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ ఉపాధ్యక్షుడు ఆచార్య వినయ్ కుమార్ పాఠక్, సెక్రెటరీ ఆచార్య పంకజ్ మెతల్, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గణేష్, విశ్రాంత ఉపకులపతి మహేందర్ రెడ్డి, మాధవి. వివిధ యూనివర్సిటీలకు చెందిన వైస్ చాన్సులర్లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్లారెడ్డిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

- మండల పార్టీ పగ్గాలు ఉద్యమకారులకే ఇవ్వగలిగితే పార్టీ మరింత బలోపేతం అవుతుంది: తాళ్ల జగదీష్ గౌడ్
- అభివృద్ధికి కట్టుబడి ఉంటాం.. అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ గురక కుమార్



**శామీర్ పేట, (గరుడ వార్త) :** మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మల్లారెడ్డిని మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ల జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం అయినను, ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగదీష్ గౌడ్ మాట్లాడుతూ... ఇటీవల మండల పార్టీ అధ్యక్ష పదవి ఖాళీ అయినందున ఉద్యమకారులకు మండల పార్టీ అధ్యక్ష పదవి కేటాయించాలని కోరినట్లుగా తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడుగా తనకు కేటాయిస్తే తగిన న్యాయం చేస్తానని చెప్పారు. తన శాయశక్తుల కృషిచేసి పార్టీ పటిష్టానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలిహాబాద్ మాజీ సర్పంచ్ గురుక కుమార్ యాదవ్, నాయకులు వెంకట్రాంరెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్



**శామీర్ పేట, (గరుడ వార్త) :** ఎటువంటి విమర్శలు చేయకుండా, తనకి సహకరించిన వారికి అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ మాజీ ఎంపీపీ బొల్లెబోయిన చంద్రశేఖర్ యాదవ్ భీఆర్ఎస్ పార్టీకి సోమవారం రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీలో ఇన్ని రోజులు మనస్పూర్తిగా సేవలు అందించానని, తన సేవలకు సహకరించిన ఎమ్మెల్యేకు, నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇన్ని రోజులు పార్టీలో తనకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మంగళవారం ఉదయం చంద్రశేఖర్ యాదవ్ నివాసంలో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలో చేరనున్నట్లు తెలిపారు.

# నామినేషన్ ప్రక్రియను సంబంధిత అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా నిర్వర్తించాలి : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతం

**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** నామినేషన్ ప్రక్రియ ఈ నెల 18 నుండి ప్రారంభం కానున్నందున నోడల్ అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా సమన్వయంతో పనిచేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం రోజున వీసీ మీటింగ్ హాల్లో మేడ్చల్ డిసిపి నితిక పంతు,అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి,నోడల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారి సమీక్ష నిర్వహించారు. ఎన్నికల విధులు ఎంతో జాగ్రత్తగా చేపట్టాలన్నారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన విధివిధానాలు సంబంధిత నోడల్ అధికారులకు వివరించారు. నామినేషన్ల సమయంలో అభ్యర్థి తో పాటు మరో నలుగురికి మాత్రమే రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి అనుమతి ఉంటుందన్నారు. లోకసభ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులు 100 మీటర్ల దూరం వరకు వాహనములు అనుమతించడం జరుగుతుందన్నారు. మూడు వాహనములకు మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. ఈ నెల 18 వ తేది నుండి 25 వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నామినేషన్ లు వేసేందుకు అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా https://suvidha.eci.gov.in సువిధ పోర్టల్ ను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# 14 వాగ్ధానాలతో బిజెపి మేనిఫెస్టో

మొదటి పేజీ తరువాయి

ఈసారి బిజెపి ఎన్నికల ప్రణాళికలో ఏముంటుందో అనే తీవ్ర ఉత్కంఠత నెలకొంటూ వచ్చింది. ఈ దశలో 14 వాగ్ధానాలతో ఈ ఎన్నికల పత్రం వెలువరించారు. ఇందులో ప్రత్యేకించి మహిళా సాధికారికత, యువజన అభ్యున్నతి, పేదల సంక్షేమం వంటి కీలక అంశాలు ఉన్నాయి. తమది జ్ఞాన్ గరీబు, యువ, అన్నదాత, నారీ ప్రగతి లక్షాలను సంతరించుకున్న మేనిఫెస్టో అని బిజెపి వర్గాలు ఈ నేపథ్యంలో తెలిపాయి. ప్రత్యేకించి భారతదేశ సౌభాగ్యం, అంతర్జాతీయ సంబంధాల మెరుగుదల, దేశ వారసత్వ సంపద ఇనుమడింపచేయడం వంటివి కూడా పొందుపర్చారు.

**ప్రత్యేకించి ఈసారి మేనిఫెస్టోలో ప్రతిపాదించిన అంశాలు ఇవే**

1 దేశంలో జమిలి ఎన్నికలు (ఒకే దేశం ఒకే ఎన్నికలు), ఉమ్మడి ఎలక్టోరల్ జాబితా
2 పేదలకు ఉచిత రేషన్, మంచినీరు, గ్యాసు కనెక్షన్లు
3 ఉమ్మడి పౌరస్మృతి పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకురావడం
4 పిఎం సూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకం (బిజిలి) యోజన పరిధిలో పేదలకు జీరో ఎలక్ట్రిసిటి బిల్లు
5 దేశంలో 3 లక్షల మంది లక్‌పతి దీదీలు
6 సర్వేకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, స్త్రీలలో తలెత్తే ఎముకల అవలక్షణాల సమస్య నివారణలపై ప్రత్యేక దృష్టి
7 మహిళా శక్తి వందన చట్టం పూర్తి స్థాయి అమలు, మహిళలకు మరిన్ని వాష్‌రూంలు
8 వందేభారత్ రైలు వ్యవస్థ విస్తరణ, రైళ్లలో ప్రయాణాల వెయిటింగ్ లిస్ట్ పద్ధతి ఎత్తివేత
9 అమృత్ భారత్, నయో భారత్ రైళ్లను ప్రవేశపెట్టడం
10 కొత్త విమానాశ్రయాలు, జాతీయ రహదారులు, మెట్రో వాటర్ మెట్రోల ఏర్పాట్లు
11 గిగ్ వర్కర్లు, వలసకార్మికులు, టాక్సీ డ్రైవర్లు, ఇంటిపని వారిని ఇ శ్రమ్ పోర్టల్‌లో చేర్చడం
12 హైవేలలో ట్రక్కు డ్రైవర్లకు అధునాతన సౌకర్యాలు
13 ప్రపంచవ్యాప్తంగా రామాయణ ఉత్సవ్ నిర్వహణ
14 అయోధ్యలో పర్యాటకం, అనుబంధ సౌకర్యాలు విస్తరించడం, ఇది కాకుండా భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వ లక్ష సాధనకు మరింత పాటుపడటం

**ఉచిత రేషన్ మరో ఐదేండ్లు**

మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాని మోడీ తమ పార్టీ ప్రజల జీవన హుందాతనం, జీవన ప్రమాణం, భారీ పెట్టుబడుల క్రమంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాల దిశలో మేనిఫెస్టోను రూపొందించిందని తెలిపారు. ప్రజల మర్యాదకర జీవితానికి మోడీ గ్యారంటీ ఉంటుంది. జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. కరోనా కష్టకాలంలో నిరుపేదలకు అందించిన ఉచిత రేషన్ వచ్చే ఐదేళ్లు సాగుతుందన్నారు. ఇక ప్రజలకు ఇప్పుడు జన్ ఔషధీ కేంద్రాల నుంచి 80 శాతం తగ్గింపు ధరలకు అందుతోన్న ఔషధాలు ఇకపై కూడా అందుతాయి. కాగా ఈ కేంద్రాలను ప్రభుత్వం విస్తరిస్తుంది. ఆయుష్మాన్ భారత్ పరిధిలో రూ.5 లక్షల వరకూ ఇప్పుడు అందుతున్న చికిత్స కొనసాగుతుంది. 70 ఏండ్లు పై బడ్డ వారిని, ట్రాన్స్‌జెండర్స్‌ను కేడా ఆయుష్మాన్ భారత్ పరిధిలోకి చేర్చడం జరుగుతుందని ప్రధాని తెలిపారు. 75 ఏండ్లు దాటిన వారిని ఉచిత చికిత్సల సేవల పరిధిలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ముద్ర యోజన పరిధిలో ఇప్పుడున్న రుణ పరిమితిని రూ.10 లక్షల నుంచి రూ 20 లక్షలకు పెంచుతారు. ఇక వందేభారత్ రైళ్లలో మూడు రకాలు ఉంటాయని, వీటిని వందేభారత్ స్లీపర్లు, వందేభారత్ ఛెయిర్, వందేభారత్ మెట్రోలుగా సాగుతాయని వివరించారు. తిరిగి తమ ప్రభుత్వం వస్తే బుల్లెట్ ట్రైన్‌ను ఉత్తర, దక్షిణ, తూర్పు, పశ్చిమ భారతదేశాల ప్రాంతాలకు కూడా విస్తరించేందుకు సర్వే జరుగుతుందని తెలిపారు. 3 కోట్ల ఇళ్ల నిర్మాణాలు, అన్ని ఇండ్లకు పైప్‌లైన్ గ్యాస్ సమకూర్చడం జరుగుతుందన్నారు. మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ రాజ్‌నాథ్ సింగ్ స్పందిస్తూ మేనిఫెస్టోలోని విషయాలను తూచా తప్పకుండా అమలు చేసి తీరడం అనేది బిజెపికే చెల్లుతుందని, ఈ విషయం 2019 ఎన్నికల మేనిఫెస్టోలోని అన్ని అంశాల అమలుతో ప్రజలకు ఇప్పటికే విదితం అయిందన్నారు. తమ పార్టీ మేనిఫెస్టోకు మోడీ గ్యారంటీ అనే పేరు పెట్టింది ఇందుకే అన్నారు.

**మోడీ గ్యారంటీ తిరుగులేనిది: 24 క్యారెట్ బంగారమే**

మోడీ గ్యారంటీలకు తిరుగులేదని బిజెపి సీనియర్ నేత ఒకరు మేనిఫెస్టో నేపథ్యంలో తెలిపారు. గ్యారంటీ ఫక్కా 24 కారట్ గోల్డ్ అని, ఇప్పటికే బంగారపు పాలన ప్రమాణాలను చాటుకుందని ప్రకటించారు.

# సానుభూతి మంత్రం... ఎంత వరకు



ఇటీవల పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వాకర్ పై నడుస్తుండగా కింద పడ్డారు. నుదుటికి గాయమైంది.. అలా కారుతున్న రక్తంతోనే ఆమె ఆసుపత్రికి వచ్చారు. చికిత్స పొందారు. ఆ తర్వాత వెళ్ళిపోయారు.. ఆ ఘటనకు కారణమేంటి అనేది ఇంతవరకూ బయటకు రాలేదు.. ఒక ముఖ్యమంత్రి స్థాయి మహిళ అలా గాయపడటం.. రక్తం కారుతుంటే అలా తీసుకురావడం అనేది ఈ సోషల్ మీడియా కాలంలో ఒకింత “నటన”లాగే కనిపించిందని ఆరోపణలు వినిపించాయి. అంతకుముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె కాలికి కట్టుకట్టుకొని ఎన్నికల్లో ప్రచారం చేశారు. ఆ ఎన్నికల్లో ఆమె గెలిచారు..ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏపీలో అప్పటి ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి పై కోడి కత్తితో ఓ యువకుడు దాడి చేశాడు. అప్పట్లో రాజకీయంగా అది సంచలనం సృష్టించింది. ఏపీ పోలీసుల మీద, అక్కడి వ్యవస్థ మీద నమ్మకం లేక జగన్ మోహన్ రెడ్డి హైదరాబాద్ వెళ్లి చికిత్స పొందారు. జగన్ పై జరిగిన దాడిని రాజకీయ కోణంలో టాకిల్ చేయలేక టిడిపి బోర్లా పడింది. ఆ ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గెలిచారు. అయితే ఇంతవరకు ఆ కేసు కు సంబంధించి ఎటువంటి పురోగతీ లేదు. ఈ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఉన్నప్పటికీ ఆ కేసు లో అతీగతీ తేలకపోవడం గమనార్హం.ఇక అంతకుముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎన్నికల సమయంలో అలిపిరి బాంబు బ్లాస్ట్ జరిగింది. బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో చంద్రబాబు ప్రయాణించారు కాబట్టి ప్రాణాపాయం తప్పింది. కానీ ఆ ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వం ఓటమిపాలైంది. వరుసగా కరువు, ప్రభుత్వపరంగా అంతంతమాత్రంగానే చర్యలు ఉండటంతో ప్రజలు కసితో కాంగ్రెస్ కు ఓటు వేశారు. ఏకంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని రెండుసార్లు గెలిపించారు.ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంఘటనలు ఉన్నాయి. వాస్తవానికి రాజకీయాల్లో సానుభూతి అనే అంశం ఇవాల్టిది కాదు. నాడు ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు తరఫున ఉన్న ఎమ్మెల్యేలు చెప్పులతో దాడి చేశారు. అప్పట్లో ఆయన బాధిత పక్షంగా ఉన్నారు. ఇవాల్టికి సీనియర్ ఎన్టీఆర్ మీద సానుభూతి వ్యక్తం అవుతుందంటే దానికి కారణం ఆ దాడే. మన సమాజంలో సానుభూతిని మించిన ఆయుధం మరొకటి లేదు. ఎన్నికల సమయంలో దానిని దొరకబుచ్చుకునేందుకు రాజకీయ నాయకులు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే ఈ ప్రయత్నాలలో కొంతమంది మాత్రమే విజయవంతమవుతారు. అలిపిరి బాంబు బ్లాస్ట్ జరిగినప్పుడు దానిని సానుభూతిగా వాడుకునేందుకు చంద్రబాబు ప్రయత్నించారని ఆరోపణలు ఉన్నాయి . కానీ ఆ ఎన్నికల్లో ఆ సానుభూతి మంత్రం పనిచేయలేదు. అంతిమంగా “చంద్రబాబు మాకేం చేశారు” అనే కోణంలోనే ప్రజలు ఆలోచించారు. అందువల్లే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించారు. ఇక పశ్చిమ బెంగాల్లో గత ఎన్నికల్లో మమతా బెనర్జీ కాలుకు కట్టు కట్టుకొని ప్రచారం చేశారు. అప్పట్లో జనం దానిని నమ్మారు. ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఆమె అదే ట్రిక్ ప్లే చేసేందుకు ప్రయత్నాలు చేశారనే విమర్శలున్నాయి. అయితే అవి ఎంతవరకు ఫలితాన్ని ఇస్తాయి అన్నది మరి కొద్ది రోజుల్లో చూడాలి.ఇక ఏపీ విషయానికొస్తే శనివారం రాత్రి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై దాడి జరిగింది. వైయస్ జగన్మోహన్ రెడ్డి పై దాడి జరగడం ఇది తొలిసారి కాదు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఆయనపై కోడి కత్తి దాడి కూడా జరిగింది. అప్పట్లో ఆ ఎన్నికల్లో ఆయన 151 సీట్లతో గెలుపొందారు. యాదృచ్ఛికంగా ప్రస్తుత ఎన్నికల ముందూ ఆయన పై దాడి జరిగింది. అయితే ఈ దాడిని ప్రతిపక్ష నాయకులు, ఓ వర్గం నాయకులు సానుభూతి పెంపొందించుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు. “నాడు కోడి కత్తి దాడి జరిగినప్పుడు ఇక్కడి పోలీసుల మీద, ఇక్కడి వ్యవస్థ మీద నాకు నమ్మకం లేదన్నారు. వెళ్లి హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఇప్పుడు ఆయనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు. పైగా పోలీస్ వ్యవస్థ మొత్తం ఆయన చేతిలోనే ఉంది. ఇలాంటి పరిస్థితుల్లోనే ఆయనపై దాడి జరిగింది. మరి ఇప్పుడు కూడా పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోవాలి కదా.. అంటే ఈ దాడిని కూడా ఎన్నికల్లో సానుభూతి అంశంగా వాడుకునేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు’’ అంటూ టిడిపి నాయకులు ఆరోపిస్తున్నారు.ఇక వైసిపి నాయకులు చెబుతున్న కోణం మరో విధంగా ఉంది. మూడు పార్టీలు కూటమిగా ఏర్పడి.. సీట్ల పంపకాలు చేసుకున్నప్పటికీ గెలిచే పరిస్థితి లేదని.. అందువల్లే జగన్మోహన్ రెడ్డి పై దాడికి ప్లాన్ చేశారని చెబుతున్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు తావు లేదని.. కచ్చితంగా అంతకుమించి సమాధానం మేము చెబుతామని వారు అంటున్నారు.అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయం ఒకటి ఉంది.. ఈ రాజకీయ నాయకుడైనా ఎన్నికల ముందు చేసిన పని చెప్పుకోవాలి. ప్రజలకు ఏం చేస్తామో కూడా చెప్పగలగాలి. అలాకాకుండా సానుభూతిని నమ్ముకుంటే అన్ని రోజులు ఒకే విధంగా ఉండవు. రాజకీయాల్లో అలాంటి సంఘటనలు కోకొల్లలు జరిగాయి. అయితే ఇందులో కొంతమంది మాత్రమే విజయవంతమయ్యారు. చాలామంది ప్రజల చేత తిరస్కారానికి గురయ్యారు. సానుభూతి అనేది ఆ క్షణం వరకు పనిచేస్తుందేమో గాని.. దీర్ఘకాలం రక్షణ ఇవ్వలేదు. ఎందుకంటే చేసిన పనే చిరస్థాయిగా నిలిచిపోతుంది. అంతేతప్ప సానుభూతి కాదు. కానే కాదు.


# అస్తిత్వం కోసమే లద్దాఖ్ ఆదివాసీల పోరు....



జమ్మూ, కశ్మీర్ దశాబ్దాలుగా అనుభవిస్తున్న పాక్షిక స్వతంత్రప్రతిపత్తిని, రాజ్యాంగంలోని 370వ అధికరణాన్ని కేంద్రప్రభుత్వం 2019 ఆగస్టులో రద్దు చేసింది. కశ్మీర్లోని కార్గిల్, లేహ్ సహా కొన్నిప్రాంతాలను లద్దాఖ్తో కలిపి కేంద్రపాలితప్రాంతంగా ప్రకటించింది. కేంద్రప్రభుత్వం తీసుకున్న ఈ రాజకీయ నిర్ణయం చట్టరూపం పొందినప్పుడు జమ్మూ–, కశ్మీర్ పాలన నుంచి విముక్తి లభించినందుకు లద్దాఖ్, లేహ్, కార్గిల్ ప్రజలు ఎంతో సంతోషించారు. అప్పటివరకు ఉన్న ప్రభుత్వాలు తమ ఆకాంక్షలను సరిగా పట్టించుకోకపోవడమే కాక ఎందులోనూ తమకు సరైన ప్రాతినిథ్యం సైతం కల్పించలేదనే అసంతృప్తి వారిలో ఉండేది. ఆ ప్రాంతాల్లోని బౌద్ధమతస్థులు కూడ తమకు సాంస్కృతికంగా తగినంత స్వేచ్ఛ ఉండేదికాదని, బౌద్ధసంప్రదాయాలకు అనుగుణంగా జీవించలేకపోయామనే అభిప్రాయంతో ఉండేవారు. కేంద్రం నిర్ణయం కారణంగా లద్దాఖ్వాసులు భారతీయజనతా పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించి తమ సంతోషాన్ని చాటుకున్నారు. కానీ లద్దాఖ్ ప్రాంత ప్రజల సంతోషం ఎక్కువకాలం నిలువలేదు. తమపై ఢిల్లీ పెత్తనం కొనసాగుతోందని తెలియడానికి వాళ్లకు ఎంతోకాలం పట్టలేదు. క్షేత్రస్థాయిలో వాటి ఫలితాలు వీక్షించిన ప్రజలు ఖిన్నులయ్యారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కానీ, స్థానిక ఎంపీ కానీ తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చే ప్రయత్నమే చేయడం లేదని, బీజేపీ తన ప్రత్యేక అజెండాను అమలుపరచడానికే చూస్తోందని ఏడాది తిరగకముందే తేటతెల్లం కావడంతో వాళ్లలో అసంతృప్తి రగులుకుంది. అయితే కేంద్రప్రభుత్వానిది హిందుత్వ అజెండా అనే విషయం మాత్రం వాళ్ళకు ఒకపట్టాన అర్థంకాలేదు. కేంద్రపాలిత ప్రాంతంగా మారిన కొద్దిరోజుల్లోనే స్థానికభాషలను పక్కకు నెట్టి హిందీ, సంస్కృత భాషలను బలవంతంగా రుద్దే ప్రయత్నం జరిగింది. ఆ ప్రాంతంలో చాలా సంస్థల పేర్లు సింధూతో మొదలవుతాయి. కేంద్రం వాటన్నింటిని హిందీలోకి మార్చేసింది. స్థానికపేర్లతో ఉన్న ఆసుపత్రులను ఆరోగ్యమందిరాలుగా మార్చింది. ఈ చర్యలను ముస్లింలు, బౌద్ధులు తీవ్రంగా వ్యతిరేకించారు. లద్దాఖ్లో బౌద్ధమతస్థుల సంఖ్య ఎక్కువ. ముస్లింలు ఉన్నా వారి జనాభా తక్కువ. లేహ్ ప్రాంతంలో 67 శాతం మంది ఆదివాసీలు ఉంటారు. జంస్కర్ ప్రాంతంలో 99 శాతం మంది వివిధ తెగలకు చెందినవారే. ఈ మూడుప్రాంతాల్లో కలిపి పదిహేను ఆదివాసీ తెగలు నివసిస్తున్నాయి. అందులో ప్రధానంగా బాల్టి, బోటా, బ్రోక్పా, షిన్, గాద్రా, మోన్, ద్రోక్పా తెగలు చిన్నచిన్న ఆవాసాలలో కొండచరియల్లో నివసిస్తాయి. వాళ్ళది ప్రత్యేకమైన జీవనవిధానం. ఎక్కువ ఉన్ని ఇచ్చే ప్రత్యేకమైన గొర్రెజాతులను అక్కడి ప్రజలు పెంచుతారు. వాటితోనే వాళ్ళ జీవనవిధానం ముడిపడి ఉంటుంది. ఆ గొర్రెలమందలతో వాళ్ళు సంచరించే భూములను పరిశ్రమలకు కేటాయించడంతో ఆయా తెగల ప్రజల్లో ఆందోళన మొదలైంది. తమ ప్రాంతాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ సైన్యాన్ని బలోపేతం చేయడానికి ఉద్దేశించినవేనన్న సంగతి కూడ ప్రజలకు బోధపడింది. కేంద్రం అక్కడ 750 కి.మీ మేర రోడ్ల నిర్మాణంతో పాటు సైనికుల రవాణా కోసం ఇదివరకే ఉన్న బ్రిడ్జిలకు అదనంగా 29 కొత్తబ్రిడ్జిల నిర్మాణాన్ని ప్రారంభించింది. 39 హెలీప్యాడ్ల నిర్మాణానికి ఏర్పాట్లు సాగిస్తోంది. హరితఇంధనం (గ్రీన్ఎనర్జీ) పేరిట రూ. 20వేల కోట్లతో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు ప్రకటించింది. కేంద్రం ఒక్క లద్దాఖ్లోనే దాదాపు 15 వేల ఎకరాల భూమిని రకరకాల ప్రాజెక్టుల కోసం కేటాయించింది. ఆ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధిపరచడంపై దృష్టి సారించి కొత్త రవాణాసౌకర్యాలు కల్పిస్తూ, ఆధునిక గృహసముదాయాలు, హోటళ్ళు నిర్మిస్తోంది. కొండలమయమైన ఈ ప్రాంతాలన్నీ మంచుతో కప్పబడి ఉంటాయి. మంచు కరిగి ప్రవహించే నదులలోని నీటినే అక్కడి ప్రజలు తాగడానికి, దైనందిన కార్యక్రమాలకు వినియోగిస్తుంటారు. పర్యాటకుల సంఖ్య పెరగడంతో వాళ్లకు నీటి కొరత మొదలైంది. కేంద్రపాలిత ప్రాంతమయ్యాక తాము సంప్రదాయికంగా అనుభవించే భూముల మీద హక్కు కోల్పోతామనే విషయాన్ని స్థానికతెగలు గ్రహించాయి. చాలామంది పారిశ్రామికవేత్తలు పోటీలుపడి ఆ ప్రాంతంలో పరిశ్రమలు నెలకొల్పడానికి ముందుకు వచ్చారు. వారితో పాటు సాంకేతికంగా, ఇతరత్రా నైపుణ్యం కలిగిన ఉద్యోగుల్ని బయటనుంచి తెచ్చుకుంటున్నారు. చివరకు సాధారణస్థాయి కార్మికులను కూడా ఇతరప్రాంతాల నుంచి రప్పించుకుంటున్నారు. స్థానికప్రజలకు అభివృద్ధిలో భాగస్వామ్యం మాట అటుంచి కనీసం కూలిపనులు కూడా దొరకడం దుర్లభమైంది. ఈ పరిస్థితి తమ అస్థిత్వాన్నే నాశనం చేస్తుందనే కలవరం లద్దాఖ్ వాసుల్లో పెరిగిపోయింది. సరిగ్గా అదే తరుణంలో జరిగిన షెడ్యూలుకులాల, షెడ్యూలుతెగల కమిషన్ సమావేశం లద్దాఖ్లోని పరిస్థితులను సమీక్షించి, అక్కడి ప్రజల సంప్రదాయహక్కులకు భంగం వాటిల్లుతోందని, వాళ్ళ హక్కుల పునరుద్ధరణకు వీలుగా ఆ ప్రాంతాలను రాజ్యాంగంలోని ఐదు లేదా ఆరో షెడ్యూల్లో చేర్చాలని తీర్మానం చేసి ప్రభుత్వానికి అందజేసింది. భీతావహులై ఉన్న లద్దాఖ్ ప్రజలకు ఈ తీర్మానం మనోధైర్యాన్ని, బలాన్నీ చేకూర్చింది. మాజీ పార్లమెంట్ సభ్యుడు ధువ్స్టాన్ చేవాంగ్ నేతృత్వంలో ఏర్పడ్డ ‘లేహ్ శిఖరాగ్ర అభివృద్ధి సమితి’, అంతకుమునుపు నుంచే ప్రజల సమస్యలపై పనిచేస్తున్న ‘కార్గిల్ డెమోక్రాటిక్ అలయన్స్’ సంస్థలు ప్రజలను ఒకతాటిపైకి తెచ్చే ప్రయత్నం మొదలెట్టాయి. కార్గిల్ డెమోక్రాటిక్ అలయన్స్లో అన్ని రాజకీయపార్టీలవాళ్లు సభ్యులుగా ఉన్నారు. ప్రముఖ పర్యావరణవేత్త, రామన్ మెగసెసె అవార్డుగ్రహీత సోనమ్ వాంగ్చుక్ జనవరిలో ఐదురోజుల నిరాహారదీక్ష చేశారు. కేంద్రప్రభుత్వం తలపెట్టిన విధ్వంసకర అభివృద్ధి ప్రాజెక్టులు లద్దాఖ్లోని సున్నితమైన పర్యావరణాన్ని, విచ్ఛిన్నం చేస్తాయంటూ ప్రాంతాన్ని రాజ్యాంగం ఆరో షెడ్యూల్లో చేర్చాలనే డిమాండును ఆయన ముందుకు తెచ్చారు. దాంతో అన్నిప్రాంతాలలో నిరసనలు మొదలయ్యాయి. తరువాత ఉద్యమానికి సారథ్యం వహించిన మాజీ ఎంపీ ధువ్స్టాన్ చేవాంగ్, తమ ప్రజలు గొంతెమ్మకోరికలేవీ కోరడం లేదని, రాజ్యాంగబద్ధమైన హక్కునే పరిరక్షించమంటున్నారని స్పష్టం చేశారు. ఫిబ్రవరి ఒకటోతేదీన వాంగ్చుక్ సారథ్యంలో లేహ్ పట్టణంలో జరిగిన పెద్దబహిరంగసభకు 8 డిగ్రీల చలిలో కూడా ముప్పైవేలమంది ప్రజలు హాజరయ్యారు. లద్దాఖ్ను ఆరో షెడ్యూల్లో చేర్చడంతో పాటు పారిశ్రామికవేత్తలకు ఇచ్చిన అనుమతులను రద్దుచేయాలని, స్థానిక యువకులకు ఉద్యోగాలలో ప్రాధాన్యమివ్వాలని, ఉద్యోగ నియామకాల కోసం పబ్లిక్సర్వీస్ కమిషన్ ఏర్పాటు చేయాలని ఈ సభ తీర్మానించింది. కార్గిల్, లేహ్ ప్రాంతాలకు ఒక్కొక్క పార్లమెంట్ స్థానం మంజూరు చేయాలనే అంశాన్ని కూడా ఈ తీర్మానంలో చేర్చారు. ఆ ప్రాంతంలో ప్రస్తుతం 144వ సెక్షన్ అమలులో ఉంది. వైఫై, ఇంటర్నెట్ ప్రసారాలు నిలిపివేశారు. ప్రభుత్వం ఎంతగా నిర్బంధవిధానాలు అనుసరిస్తున్నా ప్రజలు నిగ్రహంతో ప్రజాస్వామిక పద్ధతుల్లో ఆందోళన కొనసాగిస్తున్నారు. వాంగ్చుక్ చైనాసరిహద్దుల వరకు ప్రారంభించిన 24 రోజుల పాదయాత్రను 21 రోజునే ముగించారు. ప్రభుత్వానికి, రక్షణదళాలకు ఇబ్బంది కలిగించడం, ఘర్షణ వాతావరణం సృష్టించడం తమ అభిమతం కాదని, అందుకే సంయమనం పాటిస్తూ పాదయాత్ర విరమిస్తున్నామని ఆయన వివరించారు. తమ సమస్యలు పరిష్కారమయ్యేవరకు ఆందోళన ప్రజాస్వామికంగా, గాంధేయపద్ధతుల్లో కొనసాగుతుందని నాయకులు ప్రకటించారు. గాంధీలాగా 21 రోజుల నిరాహారదీక్ష చేస్తానని వాంగ్చుక్ ప్రకటించారు. ‘ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టడం మా ఉద్దేశ్యం కాదు, మా పర్యావరణం విధ్వంసమవుతోంది. మా ఆదివాసీ, సంచారజాతుల జీవనోపాధి దెబ్బతింటోంది. మా భూములను పారిశ్రామికవేత్తలకు అప్పచెబుతున్నారు. ఈ విధ్వంసకర అభివృద్ధి మాకు వద్దే వద్దు. మా స్వయంనిర్ణయహక్కును పునరుద్ధరిస్తే ఎలాంటి అభివృద్ధి కావాలో మేమే పథకాలు రచించుకుంటాం’ అని లద్దాఖ్ ప్రజలు అంటున్నారు.

# మన నగరాల జల భవితవ్యం.....

ప్రకృతి శాపం కానేకాదు, మానవ తప్పిదాల ఫలితమే బెంగళూరు జల సంక్షోభం. ఈ కఠోర వాస్తవాన్నే ఇదే కాలమ్లో క్రితంసారి (‘బెంగళూరు ‘జల’ పాఠాలు’లో) నేను స్పష్టంగా చెప్పాను. ఆ నగర నీటి సరఫరా నిర్వహణకు బాధ్యత వహిస్తున్న పౌర, ఇంజినీరింగ్ అధికారులు పెట్టుబడి సాంద్ర – నీటి వనరుల సాంద్ర విధానాలకు ప్రాధాన్యమిస్తున్నారు. ఫలితంగా నగర ప్రజలకు నీటి సరఫరా నిరంతరాయంగా కొనసాగించడం అసాధ్యమైపోయింది. పైగా మురికి నీటి పారుదల వ్యవస్థ నిర్వహణ అసమర్థంగా ఉన్నది. మరింత స్పష్టంగా చెప్పాలంటే అది యోగ్యమైన రీతిలో లేదు. దీనికి తోడు వాతావరణ మార్పు ప్రభావాలు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. వర్షపాతం సమరీతిలో ఉండటం లేదు. అతివృష్టి ఘటనలు పెచ్చరిల్లుతున్నాయి. మరి మార్గాంతరమేమిటి? బెంగళూరుకు, ఆ మాట కొస్తే మన నగరాలు అన్నిటికీ నీటిభద్రత సమృద్ధిగా ఉండే భవిష్యత్తును సమకూర్చాలంటే నీటి సరఫరా తక్కువ వ్యయంతో కూడుకున్నదిగా ఉండితీరాలి. అప్పుడే అది నిరంతరాయంగా నిర్వహించదగిన విధంగా ఉంటుంది. బెంగళూరు విషయానికి వస్తే ఆ నగరానికి, 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న కావేరీ నది నుంచి నీటిని తోడి, రవాణా చేస్తున్నారు. దూరా భారం వ్యయభరితం కాదూ? భారీ వ్యయానికి మించిన సమస్య రవాణాలో నీరు లీక్ అవడం. కావేరీ నది నుంచి బెంగళూరు నగరానికి జరుగుతున్న నీటి రవాణాలో 50 శాతం నీరు వృథా అవుతున్నది మరి! నీటి సరఫరాకు బాధ్యత వహిస్తున్న ప్రభుత్వ సంస్థలు కొత్త పైప్లైన్స్ను నిర్మించలేక పోతున్నాయి. నీటి ధర అధికంగా ఉండడం వల్ల ట్యాంకర్ల ద్వారా సరఫరా, గొట్టపు బావుల నిర్మాణం మొదలైన ప్రత్యామ్నాయాలకు అధిక ప్రాధాన్యమిస్తున్నాయి. బెంగళూరు నగరంలో జరుగుతున్న నీటి సరఫరాలో సగం నీరు ఆ నగర భూగర్భ జలాశయాల నుంచి వస్తున్నట్టు అంచనా. సమస్యేమిటంటే భూ గర్భ జలాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదు. నీటి సరఫరా, మురుగునీటి పారుదల వ్యవస్థల వినియోగాన్ని లెక్కించడం లేదు. ఎందుకంటే దాని సరఫరాపై వాటికి ఎటువంటి నియంత్రణ లేకపోవడమే ఆ అలక్ష్యానికి కారణం. జరుగుతోన్న నీటి సరఫరాలో ఏ మేరకు భూగర్భ జల వనరుల నుంచి జరుగుతుందన్న విషయమై వాటికి ఎటువంటి అంచనా కూడా ఉండడం లేదు అయితే ‘అధికారికం’గా ఆ నీటినీ సరఫరా చేస్తున్నారు. దానికి ధర నిర్ణయించి వసూలు చేస్తున్నారు! మరి వినియోగించుకుంటున్న భూగర్భ జలాల పరిమాణాన్ని అంచనా వేయడం ఎలా? ఒకే ఒక్క మార్గం ఉన్నది. నగరంలో నీటి డిమాండ్ను అంచనావేయడమే. దీన్ని






తలసరి ప్రాతిపదికన అంచనా వేయాలి. నగరంలోని విభిన్న వర్గాలకు చెందిన ప్రతి వ్యక్తి వినియోగ అవసరాల ప్రాతిపదికన నీటి పరిమాణాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. ఢిల్లీ, బెంగళూరు నగరాలలో తలసరిన 150 లీటర్ల నీటిని సరఫరా చేయాలని నిపుణులు సిఫారసు చేశారు. సరే, లీకేజీ వల్ల జరిగే వృథాను దృష్టిలో ఉంచుకుని సిఫారసు చేసిన పరిమాణానికి 15 శాతం అధికంగా నీరు సరఫరా చేయడం ఉత్తమం. మరి ‘అధికారిక సరఫరా’, డిమాండ్ మధ్య అంతరాన్ని భర్తీ చేస్తున్న నీరు భూగర్భ జలవనరుల నుంచి వస్తున్నట్టుగా భావిస్తున్నారు అయితే ఈ నీటి వినియోగాన్ని తరచు తక్కువగా అంచనా వేస్తున్నారు. తోడి, సరఫరా చేయడంలో సంభవిస్తున్న నష్టాలను లెక్కించడం లేదు బెంగళూరు నగరంలో ‘అధికారిక సరఫరా’, డిమాండ్కు మధ్య అంతరం 50శాతంగా ఉన్నట్టు అంచనా. లీకేజీని పరిగణనలోకి తీసుకుంటే ఆ అంతరం 60 నుంచి 70 శాతం మేరకు ఉండవచ్చని భావించడం సముచితంగా ఉంటుంది. నగర నీటి సరఫరా వ్యవస్థ నిర్వాహకులు భూగర్భ జలాశయాలను తాగునీటికి కీలక వనరులుగా అంగీకరించి, వాటిని నగరానికి సుస్థిర నీటి భద్రతను సమకూర్చే సదుపాయాలలో భాగంగా చేస్తే పరిస్థితిలో మౌలిక మార్పు ఖాయంగా వస్తుంది.

# కమలంలో సమన్వయ లోపం

**హైదరాబాద్:** లోక్‌సభ ఎన్నికల వేళ తెలంగాణ ఎంపీ అభ్యర్థులు, నేతల వైఖరితో బీజేపీ హైకమాండ్ తలలు పట్టుకుంటోంది. నేతల మధ్య జరగుతున్న పోరుతో కొత్త సీట్ల సంగతి అలా పెడితే, ఉన్న సీట్లు కూడా గెలుచుకోవటం కష్టమేనని ఆ పార్టీ నేతలు భయపడుతున్నారు. అగ్రనాయకులంతా వర్గాలుగా విడిపోయి, ఈ లోక్‌సభ ఎన్నికల్లో తమ ప్రత్యర్థులను ఓడించే పనిలో పడటంతో ఎన్నడూ లేని ఈ మితిమీరిన వర్గపోరు ఎటు దారి తీస్తుందో అని పార్టీ అధిష్ఠానం బెంబేలెత్తుతోంది. అమిత్ షా హెచ్చరికలనూ లెక్కచేయకుండా కొందరు నేతలు రచిస్తున్న వ్యూహాలు.. మొదటికే మోసం తేనున్నాయనే వార్తలూ వినిపిస్తున్నాయి. తెలంగాణ బీజేపీ నాయకులంతా ఇప్పుడు కొత్త, పాత నాయకులనే రెండు తరగతులుగా విడిపోయారు. పాత నాయకులంటే అనాదిగా పార్టీనే నమ్ముకుని ఉన్నవారు. వీరికి సంఘ నేపథ్యంతో బాటు జాతీయవాద భావజాలం, సామాజిక సమరసతా లక్ష్యాల వంటివాటితో బాటు గెలుపోటములతో సంబంధం లేకుండా పార్టీకి సేవలందించిన చరిత్ర ఉంది. ఇక.. కొత్త నాయకులు అంటే, వేరే పార్టీల నుంచి వలస వచ్చిన నేతలు. వీరిలో ఎక్కువ మంది కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ వంటి పార్టీల నుంచి వచ్చినవారే. బీజేపీలో చేరిన ఈ నేతలకు అధిష్ఠానం అధిక ప్రాధాన్యం ఇవ్వటం పాతతరం నేతలకు కంటగింపుగా మారుతోంది. ఉదాహరణకు ఇటీవలి ఎన్నికల్లో నాగర్ కర్నూలు, జహీరాబాద్, వరంగల్, నల్గొండ, వరంగల్ వంటి సీట్లలో ప్రకటించిన అభ్యర్థులంతా వలస వచ్చినవారే. వీరిలో కొందరు పార్టీ మారిన మూడు రోజుల్లో టికెట్ కూడా సంపాదించగలిగారు. ఇది నచ్చని పాత నేతలు, కార్యకర్తలు వీరికి ఎన్నికల వేళ సహాయ నిరాకరణ చేస్తున్నారు. ఇక, డీకే అరుణ, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి వంటి వారూ పాతతరం నేతల దృష్టిలో నేటికీ వలస పక్షులే. ప్రచారం జోరుగా చేయాల్సిన ఈ కీలక సమయంలో పాత నేతలెవరూ వీరికి మద్దతుగా నిలవటం లేదుబీసీ నేతగా బలమైన మార్పు తీసుకొచ్చాడనే పేరున్న బండి సంజయ్‌ను తప్పించటంలోనూ ఇలాంటి రాజకీయమే గతంలో పనిచేసింది. అప్పట్లో ఆయన అవలంబించిన దూకుడును, ఒంటెత్తుపోకడగా అభివర్ణిస్తూ బీసీ నేతలే ఆయనకు అండగా నిలవలేదు. ఈ విషయంలో బీసీ వర్సెస్ నాన్ బీసీ అనే ప్రాతిపదికన తెలంగాణ బీజేపీ విడిపోయింది. కిషన్ రెడ్డి నాయకత్వంలో ఈ రాజకీయం సాగినట్లు అప్పట్లో వార్తలూ వచ్చాయి. దీనికి తోడు బండి సంజయ్, ప్రొ. లక్ష్మన్, ధర్మపురి అరవింద్ వంటి వారంతా మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వారే కావటంతో పెత్తనమంతా ఒకే బీసీ వర్గం చేస్తుందనే భావనా తెలంగాణ బీజేపీ నేతల్లో ఉంది.

## ఇది సైద్ధాంతిక పోరాటం!



**తిరునల్వేలి :** భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, బహుళత్వాన్ని పరిరక్షించేందుకు ఇండియా బ్లాక్, బిజెపి మధ్య జరిగే సైద్ధాంతిక పోరాటమే ఈసారి లోక్‌సభ ఎన్నికలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ పోరులో ఇండియా బ్లాక్ విజయం సాధిస్తుందని ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. తమిళనాడులోని పాళయంకుట్టిలో శుక్రవారం నిర్వహించిన మొదటి ఎన్నికల సభలో రాహుల్ ప్రసంగించారు. స్వేచ్ఛ, సమానత్వం కోసం ఇండియా బ్లాక్ పోరాడుతోందని, బిజెపి కూటమి, ప్రధాని మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం మాత్రం ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు మద్దతునిస్తోందన్నారు. వివిధ భాషలు, సంస్కృతులతో వైవిధ్యభరితమైన దేశంగా భారత్‌ను ఇండియా బ్లాక్ భావిస్తుంటే, బిజెపి మాత్రం ఒకే దేశం, ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే నేత అన్న నినాదాన్ని ప్రచారం చేస్తోందన్నారు. ఇండియా బ్లాక్‌కు సంబంధించి అందరూ సమానమేనన్నారు. దానికోసమే సైద్ధాంతిక పోరాటం కొనసాగుతోందన్నారు.ఈ తరహాలోనే, తమిళ భాషపై, తమిళ సంస్కృతిపై, వారి ఆచారాలు, సాంప్రదాయాలపై నిరంతరంగా దాడులు జరుగుతున్నాయన్నారు. తమిళం, బెంగాలీ, ఇలా అన్ని భారతీయ భాషలు కలిస్తేనే మన భారతదేశమన్నారు. మన ఆచారాలు, సంస్కృతులు, సాంప్రదాయాలు, చరిత్ర అన్నీ పవిత్రమైనవేనన్నారు. కేవలం 21మంది భారతీయులకు 16లక్షల కోట్ల రుణాలు ఇచ్చారని, వాటన్నింటినీ ప్రధాని మోడీ సంతోషంగా రద్దు చేసేశారని రాహుల్ విమర్శించారు. దేశ రైతాంగానికి ఇచ్చిన పంట రుణాలను మాఫీ చేయడానికి తిరస్కరిస్తున్నారని విమర్శించారు. రైతులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆందోళన జరుపుతున్నారని, పంట నష్టాలను భరించలేక ప్రతి రోజూ 30మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రాహుల్ పేర్కొన్నారు. అయినా మోడీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. కేవలం ఇద్దరు ముగ్గురు బడా పారిశ్రామికవేత్తలకు మాత్రమే ప్రభుత్వ కాంట్రాక్టులు, ఇతర ప్రయోజనాలను కట్టబెడుతున్నారని విమర్శించారు.

## నస్రత్ శరణార్థి శిబిరం, వెస్ట్ బ్యాంక్‌పై ఇజ్రాయిల్ బాంబు దాడులు



**గాజా :** గాజా శరణార్థుల శిబిరంపై ఇజ్రాయిల్ బాంబు దాడులకు పాల్పడింది. వెస్ట్ బ్యాంక్‌లోని పట్టణాలపైనా దాడులు జరిపింది. సెంట్రల్ గాజాలోని నస్రత్ శరణార్థ శిబిరంపై ఇజ్రాయిల్ సైన్యం బాంబులు, శతఘ్నులతో విరుచుకుపడింది. గాజా నగరంలోని దరాజ్ ప్రాంతంలో గల ఇంటిపై జరిగిన దాడిలో మొత్తంగా 29మంది మరణించారని వార్తలందాయి. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని టుబస్ ప్రాంతంలో జరిపిన దాడిలో ఇద్దరు పాలస్తీనియన్లు మరణించారు. ఖాన్ యూనిస్ నగరం నుండి ఇజ్రాయిల్ బలగాలు వైదొలగిన నేపథ్యంలో అక్కడకు తిరిగి ప్రజలు వెళ్తుండడంతో చోటు చేసుకున్న విధ్వంసం తీరు తెన్నులు బయటి ప్రపంచానికి తెలుస్తున్నాయి. ఏ ఒక్కరూ ఊహించని రీతిలో అక్కడ పెను విధ్వంసం చోటుచేసుకుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. గాజాలో కరువు నెలకొందని ఐక్యరాజ్య సమితి ఇప్పటికి చాలా కాలం నుండి హెచ్చరిస్తూనే వస్తోంది. ఉత్తర గాజా క్షామం బారిన పడిందన్నది వాస్తవమేనని యుఎస్ ఎయిడ్ చీఫ్ సమంతా పవర్ ప్రకటించారు.

## అంబేడ్కర్ కూడా రాజ్యాంగాన్ని రద్దు చేయలేరు



జైపూర్: భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందంటూ విపక్షాలు చేస్తున్న విమర్శలపై ప్రధాని మోదీ మరోసారి స్పందించారు. తమ ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవిస్తుందని, బాబాసాహెబ్ అంబేడ్కర్ కూడా ఇప్పుడు దాన్ని రద్దు చేయలేరన్నారు. రాజస్థాన్‌లోని బార్మర్‌లో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ఆయన.. దేశ వ్యతిరేక శక్తులకు కాంగ్రెస్ అండగా నిలుస్తోందన్నారు. దేశాన్ని బలహీనపరిచేందుకు విపక్షాల కూటమి 'ఇండియా' ప్రయత్నిస్తోందంటూ దుయ్యబట్టారు. 'తమ ప్రభుత్వానికి రాజ్యాంగమే సర్వస్వం. ఇప్పుడు బాబాసాహెబ్ అంబేడ్కర్ స్వయంగా వచ్చినా రాజ్యాంగాన్ని రద్దు చేయలేరు. దేశంలో ఎమర్జెన్సీ విధించడం ద్వారా రాజ్యాంగాన్ని నాశనం చేసే ప్రయత్నం కాంగ్రెస్ చేసింది. ఇప్పుడు అదే పేరుతో మోదీపై దుర్భాషలాడుతోంది' అని కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ నిప్పులు చెరిగారు. అణు నిరాయుధీకరణ గురించి విపక్షాలు మాట్లాడటం శోచనీయమన్నారు. పొరుగున అణ్వాయుధాలు కలిగిన దేశాలు ఉండగా.. వీటి నిర్మూలన గురించి మాట్లాడుతారా? అంటూ ప్రశ్నించారు. ఎవరి సూచనల మేరకు విపక్ష కూటమి పని చేస్తోందని కాంగ్రెస్‌ను ప్రశ్నించదలచుకున్నానని ప్రధాని మోదీ అన్నారు.


రాజ్యాంగంలో మార్పులు చేయాలంటే పార్లమెంటులో భాజపాకు భారీ మెజార్టీ రావాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ ఎంపీ అనంతకుమార్ హెగ్డే ఇటీవల చేసిన వ్యాఖ్యలపై విపక్షాలు మండి పడుతున్నాయి. అది ఆయన వ్యక్తిగత అభిప్రాయం అని భాజపా సర్దిచెప్పుకునే ప్రయత్నం చేసినప్పటికీ రాహుల్ గాంధీ సహా విపక్ష నేతలు దీనినే ప్రధానంగా ప్రస్తావిస్తున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్‌తో సహా విపక్షాల తీరుపై ప్రధాని మోదీ మరోసారి ప్రతిదాడికి దిగారు.

## ఇజ్రాయిల్ మరో దాష్టీకం....!



గాజాసిటీ: ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా హమాస్ రాజకీయ విభాగం అధిపతి ఇస్మాయిల్ హనియేహ ముగ్గురు కుమారులను, నలుగురు మనవళ్లను యూదు దురహంకార సైన్యం బుధవారం అమానుషంగా పొట్టనబెట్టుకుంది. నాజీలను తలపిస్తున్న ఇజ్రాయిల్ ఆర్మీ చర్యపై అంతర్జాతీయంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈద్ సందర్భంగా గాజా సిటీని సందర్శించేందుకు హనీయే ముగ్గురు కుమారులు, నలుగురు మనవళ్లు కారులో వెళుతుండగా ఇజ్రాయిల్ ఆర్మీ ఆ వాహనంపై బాంబులు వేసంది. ఈ దాడిలో కారు మొత్తం తునాతునకలైంది.అందులో ప్రయాణిస్తున్న వారంతా చనిపోయారు. ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్, ముజాహిద్దీన్ మూవ్‌మెంట్, అన్సర్ అల్లా తదితర సంస్థలు తీవ్రంగా ఖండించాయి. నాజీ సేనల పిరికిపంద చర్యగా దీనిని అభివర్ణించాయి. దీనిపై హనీయే స్పందిస్తూ, తన పిల్లలను చంపడం వల్ల హమాస్ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండబోదని అన్నారు. గాజా కోసం పోరాటంలో ఎంతో మంది రక్తతర్పణం చేస్తున్నారని, వారి రక్తం కన్నా తన పిల్లల రక్తం విలువ ఎక్కువేమీ కాదని అన్నారు. పాలస్తీనా పూర్తి స్వాతంత్ర్యం కోసం హమాస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## ఢిల్లీలో విజయానికి బీజేపీ ప్రణాళిక ఏమిటి?



దేశ రాజధాని ఢిల్లీలోని మొత్తం ఏడు స్థానాలనూ కైవసం చేసుకోవాలనే ప్రణాళికతో బీజేపీ ఎన్నికల బరిలోకి దిగింది. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ బలంగా ఉంది. ఆ పార్టీతో కాంగ్రెస్ పొత్తు.. బీజేపీకి కొత్త ఇబ్బందులను సృష్టించింది. అయినప్పటికీ బీజేపీ ఢిల్లీలోని అన్ని లోక్‌సభ స్థానాలను గెలుచుకోవాలని ప్రయత్నిస్తోంది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జైలుకు వెళ్లిన తర్వాత అక్కడి ప్రభుత్వ పనితీరులో ఆటంకాలు ఏ?ర్పడుతున్నాయి. అయితే ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత ఆ పార్టీ మరింత క్రియాశీలకంగా మారింది. అయితే ఇంతలో బీజేపీ ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా మాట్లాడుతూ కేజ్రీవాల్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి ఆప్ పార్టీకి చెందిన మరొకరిని సీఎం చేయాలని సలహా ఇచ్చారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీకి ఉన్న ఆదరణపై బీజేపీ పూర్తి నమ్మకంతో ఉంది. అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా కొనసాగుతున్న సమయంలోనూ ఢిల్లీ ప్రజలు 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం ఏడు స్థానాల్లో బీజేపీని గెలిపించారని బీజేపీ ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా పేర్కొన్నారు. ఢిల్లీలో ఆప్, కాంగ్రెస్ కలిసి ఎన్నికల్లో పోటీ చేసినా, అది ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపదని, ఎందుకంటే గత 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి దాదాపు 57 శాతం ఓట్లు వచ్చాయని, అదే తీరు ఇప్పటికీ కొనసాగుతుందని బీజేపీ నేతలు నమ్మకంతో ఉన్నారు. ఢిల్లీలోని మొత్తం ఏడు స్థానాలకు మే 25న ఓటింగ్ జరగనుంది.

## ఎన్నికల వేళ సరిహద్దు డ్రామాలు

దేశ సార్వభౌమాధికారానికి, సమగ్రతకు హానిచేసే పనులను ఏ దేశం కూడా సహించదు. మరి అలాంటి ప్రవర్తనను ఈ మధ్య కాలంలో చైనా మన పట్ల అనుసరిస్తోంది. గడిచిన దశాబ్ద కాలంగా భారత్, చైనా దేశాల మధ్యలో సత్సంబంధాలు లేవు.ఇరు దేశాలు ఒకదాని పట్ల ఒకటి అంటీముట్టనట్లుగానే వ్యవహరిస్తున్నాయి. దీనికి కారణం అనేక రాజకీయ, భౌగోళిక, ఆధిపత్య కారణాలు ఉండటమే. ఆసియా ఖండంలోనే భారత్, చైనాలు రెండు అతిపెద్ద దేశాలు. ప్రస్తుతం భారత్, చైనా రెండు దేశాల మధ్య నెలకొన్న సరిహద్దు వివాదం రోజురోజుకు ముదురుతోంది. గతంలో ఇదే విషయమై ఇరు సైన్యాలు డొక్లామ్ వద్ద బాహాబాహీకి తర్వాత గాల్వాన్ వద్ద కాల్పులకు సైతం దిగిన సంగతి మనకు తెలిసిందే. ఇలా వాస్తవ నియంత్రణ రేఖ(ఎల్ఏసీ)వద్ద ఒకవైపు ఉద్రిక్త వాతావరణం ఉంటే మరోవైపు చైనా ఎప్పటికప్పుడు కొత్త వివాదాలకు తెరలేపుతూ కయ్యానికి కాలు దువ్వుతూనే ఉంది. భారత దేశ అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని ముప్పై ప్రాంతాలకు చైనా చైనీస్, టిబెటన్, పిన్ యిన్ భాషలలో నూతన పేర్లను పెడుతూ పౌర వ్యవహారాల మంత్రిత్వ శాఖ గత సోమవారం ఒక ప్రకటనను విడుదల చేసింది. చైనా మొత్తం అరుణాచల్ ప్రదేశ్‌ను దక్షిణ టిబెట్ లేదా జాంగ్నాన్ అని పిలుస్తుంది. ఈ పేరుతోనే అక్కడి భూభాగాలలోని ప్రాంతాల పేర్లు మారుస్తున్నట్లు వివిధ కథనాలలో పేర్కొంది. అందులో 11 నివాస స్థానాలు, 12 పర్వతాలు, నాలుగు నదులు, ఒక సరస్సు, ఒక పర్వత ప్రాంతంతో పాటు కొంత భూభాగానికి నూతన పేర్లు పెడుతున్నట్లు వెల్లడించింది. ఇలా అరుణాచల్ ప్రదేశ్‌లోని భూభాగాలకు చైనా పేర్లు మార్చడం గత ఏడేళ్లలో ఇది నాలుగోసారి. మొదటిసారిగా 2017 లో 6 స్థలాలకు, 2021లో 15 స్థలాలకు పేర్లను మార్చింది. గతేడాది 11 ప్రాంతాల పేర్లు మార్చింది. ఈ సరిహద్దు వివాదం ఇప్పటికే ఇరు దేశాల మధ్య యుద్ధానికి దారితీసింది.ప్రస్తుతం అరుణాచల్ ప్రదేశ్ లోని 90 వేల చదరపు కిలోమీటర్ల భూభాగం తమదేనని చైనా వాదిస్తోంది. అక్సాయ్ చిన్ ప్రాంతంలోని 38 వేల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని చైనా ఆక్రమించిందని ఇండియా చెబుతుంది. భవిష్యత్తులో ఈ కొత్త పేర్లను చూపించి అంతర్జాతీయంగా చట్టబద్ధం చేసుకోవాలని చైనా భావిస్తుంది. ఈ పేర్లు మార్చడం ద్వారా తన వాదనలకు మరింత బలం చేకూరుతుందని చైనా ఆలోచిస్తుంది. ఇలా ఉండగా, తమిళనాడులోని రామేశ్వరం, శ్రీలంకల మధ్యలో 281 ఎకరాల విస్తీర్ణం గల చిన్న ద్వీపం కచ్చాతీవు. ఇది తమిళనాడుకు 25 కి.మీల దూరంలో ఉంది. 17వ శతాబ్దం వరకు మధురై జమీందార్ ఆధ్వర్యంలో, తరువాత బ్రిటిష్ వారి కాలంలో మద్రాసు ప్రెసిడెన్సీలో అంతర్భాగంగా ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు ప్రభుత్వ పత్రాలలో భారతదేశ ప్రాంతంగానే పేర్కొనబడింది. అయితే శ్రీలంక కూడా ఈ ద్వీపం పై తమకు హక్కులు ఉన్నాయని వివిధ సందర్భాలలో చాటుకుంటూ వస్తుంది. ఈ ద్వీపాన్ని రెండు దేశాల మత్స్యకారులు ఉపయోగించుకుంటున్నారు. ఇది కొన్నిసార్లు సరిహద్దు ఉల్లంఘనలకు, దేశాల మధ్య ఉద్రిక్తతలకు కూడా కారణం అవుతోంది. కాలక్రమంలో కచ్చతీవుకు సంబంధించి ఇరు దేశాల మధ్య రెండు ముఖ్యమైన సమావేశాలు 1974లో జరిగాయి. ఈ రెండు సమావేశాల అనంతరం కచ్చతీవు ద్వీపాన్ని శ్రీలంకకు ఇస్తున్నట్లు నాటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రభుత్వం నిర్ణయించింది. అయితే వలలు ఆరబెట్టుకునేందుకు భారతీయ మత్స్యకారులను, ద్వీపంలోని చర్చికి వీసా లేకుండా సందర్శకులను అనుమతించేలా మాత్రం ఒప్పందం చేసుకున్నారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం నిర్ణయంపై అప్పటి తమిళనాడు సీఎం కరుణానిధి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 1976లో భారత్, శ్రీలంక మధ్య సముద్ర సరిహద్దుకు సంబంధించి మరో ఒప్పందం జరిగింది. దీనిలో భారత మత్స్యకారులు, ఫిషింగ్ ఓడలు శ్రీలంక స్పెషల్ ఫైనాన్స్ జోన్లోకి ప్రవేశించరాదని కరాఖండిగా పేర్కొబడింది. ఈ అంశం కచ్చతీవు ద్వీప వివాదానికి మరింత ఆజ్యం పోసింది. తమిళనాడు మత్స్యకారులు తీవ్ర అసహనానికి, ఆగ్రహానికి గురైనారు. 1977 ఎమర్జెన్సీ తర్వాత కచ్చతీవు ద్వీపాన్ని భారత్‌కు తిరిగి ఇవ్వాలని కోరుతూ తమిళనాడు శాసనసభలో తీర్మానం చేశారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వం కూడా కచ్చతీవు ద్వీపం మీద సరైన దృష్టి పెట్టలేదు. భారత్ పై పట్టు సాధించేందుకు ఏ అవకాశాన్నీ చైనా వదలడం లేదు. దానిలో భాగంగానే భారత్ చుట్టూ అనేక సైనిక స్థావరాలను ఏర్పాటు చేసుకుంటుంది. అలాంటి చైనా చూపు భారత్ భూభాగానికి అతి సమీపంలో ఉన్న కచ్చతీవు ద్వీపంపై పడింది. కానీ మొన్నటి వరకు నిశ్శబ్దంగా ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ, అరుణాచల్ ప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలకు చైనా పేర్లు మార్చడంతో అకస్మాత్తుగా కచ్చతీవు వివాదాన్ని ఎన్నికల సమావేశంలో తెరపైకి తెచ్చారు. ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా కేంద్ర ప్రభుత్వం ఆలోచించి అడుగులు వేస్తోంది. అంటే ఒకేసారి తమిళ ప్రజల మన్ననలతోపాటు ఓట్లను సాధించవచ్చునని. అలాగే శత్రు ఆలోచనలను ముందే పసిగట్టి ఇక్కడ పై చేయి సాధించవచ్చునని. పథకం ప్రకారం గత వారం రోజులనుండి కచ్చతీవు ద్వీప విషయం పదేపదే మాట్లాడుతున్నారు. ఏదిఏమైనా ఎన్నికల వేళ డ్రాగన్ సరిహద్దు డ్రామాలు, దానిని రక్తికట్టించే పాలకుల ప్రయత్నాలు ప్రజలు గమనిస్తున్నారు. 1976లో భారత్, శ్రీలంక మధ్య సముద్ర సరిహద్దుకు సంబంధించి మరో ఒప్పందం జరిగింది. దీనిలో భారత మత్స్యకారులు, ఫిషింగ్ ఓడలు శ్రీలంక స్పెషల్ ఫైనాన్స్ జోన్లోకి ప్రవేశించరాదని కరాఖండిగా పేర్కొబడింది. ఈ అంశం కచ్చతీవు ద్వీప వివాదానికి మరింత ఆజ్యం పోసింది. తమిళనాడు మత్స్యకారులు తీవ్ర అసహనానికి, ఆగ్రహానికి గురైనారు. 1977 ఎమర్జెన్సీ తర్వాత కచ్చతీవు ద్వీపాన్ని భారత్‌కు తిరిగి ఇవ్వాలని కోరుతూ తమిళనాడు శాసనసభలో తీర్మానం చేశారు.

# తీవ్రమైన తలనొప్పికి అద్భుత సూత్రం......




తలనొప్పి అనేది చాలా గంటలపాటు మిమ్మల్ని ఇబ్బంది పెట్టే సమస్య. వేసవిలో, బలమైన సూర్యకాంతి కారణంగా తలనొప్పి సమస్య తరచుగా సంభవిస్తుంది. కొంత మంది దీనిని వదిలించుకోవడానికి మందులు వాడుతుంటారు.కానీ మీకు కావాలంటే, మీరు మందులు లేకుండా కూడా తలనొప్పి నుండి ఉపశమనం పొందవచ్చు. కొన్ని ఇంటి నివారణలు దీనికి సహాయపడతాయి. ఈ సింపుల్ హోం రెమెడీస్ మీ తలనొప్పి నుండి ఉపశమనం కలిగిస్తాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. హైడ్రేటెడ్ గా ఉండండి: తలనొప్పి సమస్యను వదిలించుకోవడానికి, ప్రతిసారీ మందులు తీసుకోవాల్సిన అవసరం లేదు. మీరు కొన్ని ఇంటి నివారణల నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. వేసవి కాలంలో తలనొప్పి రాకుండా ఉండాలంటే నిరంతరం నీటిని తాగుతూ ఉండండి. డీహైడ్రేషన్ కూడా తలనొప్పికి కారణమవుతుంది. డీహైడ్రేషన్ ఆలోచనా విధానాన్ని, పని విధానాన్ని ప్రభావితం చేస్తుందని ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్‌లో చెప్పబడింది. ఇది తలనొప్పికి కారణం కావచ్చు. తలనొప్పి విషయంలో నీళ్లు ఎక్కువగా తాగటం మంచిది. మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్ గా ఉంచుకోవడం ద్వారా తలనొప్పి సమస్య నుంచి బయటపడవచ్చు. గాడ్జెట్‌ల నుండి దూరం పాటించండి: ఈ రోజుల్లో మనం ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్ లేదా టీవీ వంటి ఎలక్ట్రానిక్ వస్తువులను నిరంతరాయంగా ఎక్కువ గంటలపాటు ఉపయోగిస్తాము. దీని వల్ల కూడా తలనొప్పి సమస్య రావచ్చు. మీరు ఎక్కువ గాడ్జెట్‌లను ఉపయోగిస్తుంటే, ఎప్పటికప్పుడు మీ కళ్లపై నీళ్లు చల్లుకుంటూ ఉండండి. ఇది చాలా ఉపశమనాన్ని కలిగిస్తుంది. కాసేపు కళ్లు మూసుకోండి: తలనొప్పి సమస్య తగ్గకపోతే కాసేపు కళ్లు మూసుకుని విశ్రాంతి తీసుకోండి. ఇది చాలా వరకు ఉపశమనం అందిస్తుంది. నొప్పి ఇంకా తగ్గకపోతే, వైద్యుడిని సంప్రదించండి.ఘాటైన వాసనలకు దూరంగా ఉండండి: కొన్నిసార్లు రూమ్ ఫ్రెషనర్, అగరబత్తులు లేదా పెర్ఫ్యూమ్ బలమైన వాసన కూడా తలనొప్పికి కారణం కావచ్చు. ఇలాంటి వాటిని వీలైనంత తక్కువగా వాడండి. ఇది తలనొప్పి సమస్యను పరిష్కరించగలదు. మీరు దానిని ఉపయోగించినప్పటికీ, కొంత సమయం పాటు దూరం ఉంచండి. కెఫీన్‌ను నివారించండి: మీకు తలనొప్పి ఉంటే, కెఫిన్ ఉన్న వాటిని తినకుండా ఉండేందుకు ప్రయత్నించండి.

## తామర పువ్వుతో పూజలే కాదు...!



ఆయుర్వేద శాస్త్రంలోని అన్ని మూలికలు క్లుప్తంగా వివరించబడ్డాయి. పూర్వ కాలంలో ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడినప్పుడు ఆయుర్వేదంతోనే వైద్యం చేసే వారు. ఆయుర్వేద శాస్త్రం దీర్ఘకాలిక వ్యాధులకు వివిధ రకాల చికిత్సలు, మూలికలను సూచిస్తుంది. మనలో చాలా మంది ఇప్పటికీ ఆయుర్వేదాన్ని నమ్ముతారు. వాస్తవానికి, ఈ శాస్త్రం మీకు అనారోగ్యం వస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేస్తుంది. అయితే, ఆయుర్వేదంలో తెలిపిన పద్ధతిలో బరువు తగ్గడం, మధుమేహాన్ని ఎలా తట్టించుకోవాలో ఇక్కడ చూద్దాం..మధుమేహం ఇతర వ్యాధుల నుండి రక్షించడానికి, ఆయుర్వేద నిపుణులు సూచించిన ప్రత్యేక ఆహారాన్ని తీసుకోవడం అవసరం, ముఖ్యంగా ఆహార నిపుణులు సూచించిన కొన్ని పదార్థాలను తీసుకోవడం ద్వారా మీరు సులభంగా బరువు తగ్గవచ్చు. అదనంగా, ఇది దీర్ఘకాలిక వ్యాధుల నుండి మిమ్మల్ని రక్షించగలదు. తేలికగా బరువు తగ్గాలనుకునే వారు తామరపువ్వులను ఆహారంలో తీసుకుంటే మంచి ఫలితాలుంటాయని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. తామర పువ్వు వేర్లలో అనేక ఔషధ గుణాలను కలిగి ఉన్నాయి. దీనిలో పెద్ద మొత్తంలో ఫైబర్ ఉంటుంది, ఇది శరీర బరువును నియంత్రిస్తుంది. పొటాషియం కూడా అధిక మోతాదులో ఉంటుంది. విటమిన్ సి, ఐరన్, ప్రొటీన్లు కూడా అధిక మోతాదులో లభిస్తాయి. కాబట్టి, మీరు బరువు తగ్గాలనుకుంటే, మీరు మీ ఆహారంలో తామర వేర్లను ఉన్న ఆహారాన్ని చేర్చుకుంటే మంచి ఫలితాలు పొందుతారు.


## కోడిగుడ్డు తింటున్నారా?



కోడిగుడ్డు అంటే ఇష్టం లేనివారు ఉంటారా? ఆమ్లెట్, ఉడకబెట్టిన గుడ్డు, లేదా పచ్చి గుడ్డును తాగడం అయినా చేస్తుంటారు చాలా మంది. జిమ్ కు వెళ్లేవారికి వరం కోడిగుడ్డు.అయితే ప్రతి రోజు ఒక గుడ్డు తినాలి అంటారు వైద్యులు. ఇందులో ఉంటే ప్రోటీన్లు, విటమిన్లు చాలా వరకు ఉపయోగపడుతాయి. అందుకే రోజు గుడ్డు తినే వారి సంఖ్య అత్యధికంగా ఉంటుంది. అయితే కొన్ని వ్యాధులతోటి బాధ పడేవారు మాత్రం గుడ్డుకు దూరంగా ఉండాలట. ఇంతకీ ఎవరు దూరంగా ఉండాలంటే. అన్ని పోషకాల ఉండే ఆహారం ఏంటంటే ఠక్కున గుడ్డు పేరు గుర్తుకు వస్తుంది. ప్రోటీన్లు మాత్రమే కాదు ఇతర విటమిన్లు కూడా సమృద్ధిగా లభిస్తాయి. కాల్షియం తో పాటు ఇతర మినరల్స్ కూడా ఉంటాయి ఈ కోడిగుడ్లలో.. అందుకే ఎగ్ మస్ట్ ఫర్ ఎవ్రీవన్ అంటారు వైద్యులు. అయితే కొన్ని అనారోగ్య సమస్యలు ఉన్నవారు మాత్రం ఈ కోడిగుడ్లను స్కిప్ చేయాల్సిందే. లేదంటే వ్యాధులు మరింత బలపడే అవకాశం ఉంటుందట. అధిక ఎల్డీఎల్ కొలెస్ట్రాల్, ఊబకాయం, అరుగుదల సమస్య, గుండె వ్యాధులు, డయాబెటిస్ సమస్యలు ఉన్నవారు ఎగ్ ను తినకపోవడమే బెటర్. దీని వాడకం పూర్తిగా తగ్గించాలి. అయితే ప్రోటీన్ ఎక్కువగా ఉన్న గుడ్లు అరుగుదలకు చాలా సమయం పడుతుందట. అంతేకాదు పచ్చసొనతో కొలెస్ట్రాల్ సమస్యలు కూడా పెరుగుతాయి. గుండె కండరాల్లో రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది అంటున్నారు వైద్యులు. అందుకే కొన్ని వ్యాధులు ఉన్నవారు ఈ గుడ్లను తినకుండా ఉండండి. పోట్రీన్లు, విటమిన్లు, మినరల్స్ లభించే ఆహారపదార్థాలు చాలా ఉంటాయి. వాటి గురించి పూర్తిగా తెలుసుకొని తినడం వల్ల మీకు కావాల్సిన ప్రోటీన్లు లభ్యమవుతాయి. మరి ఒకసారి గుడ్డును స్కిప్ చేసే ముందే మీ వైద్యుడి సలహా కూడా తీసుకోవడం ఉత్తమం.

# వడగాలులతో హార్ట్ ఎటాక్ వచ్చే ప్రమాదం..


ఏప్రిల్ మొదటి వారంలోనే టెంపరేచర్ 40 డిగ్రీలు దాటిపోయింది. మే నెలలో తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని ఇప్పటికే హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ వేడి అలసట, డీహైడ్రేషన్‌కు కారణమవుతుంది. అంతేకాదు ఈ మండుటెండల్లో శరీర ఉష్ణోగ్రతను నియంత్రించేందుకు, రక్త ప్రవాహం సరిగ్గా జరిపేందుకు గుండె మరింత కష్టపడాల్సి ఉంటుంది. దీనిపై అధిక ఒత్తిడి పడినప్పుడు కార్డియోవాస్క్యులార్ కేర్ సరిగ్గా లేకపోవడం హార్ట్ ఎటాక్‌కు దారితీస్తుంది. అయితే హీట్ వేవ్, హార్ట్ ఎటాక్ మధ్య సంబంధం ఏంటి? వేడి గాలులు ఇందుకు ఎలా కారణం అవుతున్నాయి? స్పెసిఫిక్ టెంపరేచర్స్‌లో హ్యూమన్ బాడీ పర్ఫెక్ట్‌గా పనిచేస్తుంది. కానీ అధిక ఉష్ణోగ్రతలు నమోదైతే జీవక్రియలో మార్పులు చోటుచేసుకుంటాయి. అవయవాల పనితీరులో లోపాలు తలెత్తుతాయి. చెమట పెరుగుతుంది. శరీరం నుంచి నీరు ఎక్కువగా కోల్పోయి డీహైడ్రేషన్ అయిపోతుంది. ఈ సమయంలో చర్మానికి రక్తప్రవాహాన్ని పెంచేందుకు హార్ట్ వేగంగా పంప్ చేయాల్సి ఉంటుంది. అలాంటప్పుడు ఆరోగ్యకరమైన హృదయనాళ వ్యవస్థలు ఉన్న వ్యక్తులు ఈ ఒత్తిడిని తట్టుకోగలరు కానీ కార్డియోవాస్క్యులర్ డిసీజ్ లాంటి గుండె సంబంధిత అనారోగ్యం కలిగిన వారు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. అధిక చెమట, బలహీనత, చర్మం చల్లబడిపోవడం, మూర్ఛ, వాంతులు హీట్ స్ట్రోక్ లక్షణాలు.కాగా తక్షణ వైద్య సహాయం అవసరం. లేదంటే గుండెపోటు వంటి తీవ్రమైన సమస్యలకు దారితీస్తాయి. 1. వేసవిలో గుండె సంరక్షణ కోసం హైడ్రేషన్‌కు ప్రాధాన్యత ఇవ్వండి. ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్ మెయింటెన్ చేస్తూ, వేడి వాతావరణంలో అధిక శ్రమను నివారించండి. హార్ట్ పేషెంట్స్ డాక్టర్లు సూచించిన మందులు రెగ్యులర్‌గా తీసుకోవాలి. 2. సమ్మర్‌లో డైయురెటిక్స్ వంటి మందులు తీసుకునే రోగులలో అలసట, డీహైడ్రేషన్ ఫీలింగ్ అధికంగా ఉంటుంది. స్వెటింగ్



అధికంగా ఉంటుండటంతో మెడిసన్ డోస్ అడ్జస్ట్ చేయాల్సిన అవసరం ఉంది. 3. అధిక ఉష్ణోగ్రతల సమయంలో హెవీ వర్కవుట్ లేదా ఫిజికల్ యాక్టివిటీ హార్ట్ స్ట్రోక్ అవకాశాలను పెంచుతుంది. 4. విపరీతమైన వేడికి గురికావడం మైకం, మూర్ఛకు దారి తీస్తుంది. అందుకే గుండె సమస్యతో బాధపడుతున్న రోగులు వేడి సమయంలో ఎక్కువగా శ్రమించకూడదు. తగినంత నీరు తీసుకుంటూ ఇంటి లోపలే ఉండాలి.

## వేసవిలో చెమటలు పట్టడం ఆరోగ్యానికి మంచిదా?

వేసవిలో చెమట పట్టడం అనేది కామన్. కానీ చాలా మంది చెమటలను చూసి కూడా భయపడిపోతుంటారు. ఏంటీ నాకు ఉన్నట్టుండి అధికంగా చెమటలు పట్టేస్తున్నాయి.ఇది అనారోగ్య సమస్యనా అని టెన్షన్ పడిపోతుంటారు. అయితే అసలు వేసవిలో చెమట రావడం అనేది ఆరోగ్యానికి మంచిదా? లేక చెడ్డదా అనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం. అయితే సమ్మర్‌లో చెమటలు పట్టడం ఆరోగ్యానికి మంచిదే అంటున్నారు వైద్యులు. ఒక మంచి రోగనిరోధక వ్యవస్థ నేరుగా చెమటతో మంచి సంబంధం కలిగి ఉంటుంది, అందువల్ల ప్రతీవ్యక్తికి సమ్మర్‌లో తప్పని సరిగా చెమటలు పట్టాలి అంటున్నారు. చెమట పట్టిన ప్రతిసారీ మన శరీరంలో ఉన్న విషపూరిత పదార్థాలు బయటకు వెళ్లిపోతాయంట దీని వలన మన ఆరోగ్యం బాగుంటుందని, ఎలాంటి ఇన్ఫెక్షన్స్ రాకుండా ఉంటాయంట. అంతేకాకుండా, చెమట అనేది మన శరీరం నుంచి ఉప్పును తొలిగిస్తుంది. ఇది గుండెకు చాలా మంచిదంట. అలాగే చెమట వెళ్లిపోవడంతో మన మనస్సు రిఫ్రెష్‌గా ఉంటుంది. రోగనిరోధక వ్యవస్థ పెరుగుతోంది. అలాగే చెమట ద్వారా మన శరీరంలో ఉండే చిన్న చిన్న రంధ్రాలు తెరుచుకొని మురికి మలినాలు, బ్లాక్ హెడ్స్, ఆయిల్, మొటిమలు లాంటి సమస్యలను దూరం




చేస్తుందంట. అందువలన చెమటలు అనేవి ఆరోగ్యానికి మంచివే అంటున్నారు వైద్యులు. అయితే కొంత మంది భయం, టెన్షన్, ఆందోళన మొదలైన స్థితిలో శరీరం కూడా చెమటలు పట్టిస్తుంది. శారీరక శ్రమ పెరిగినప్పుడు, సూర్యకాంతి పెరిగినప్పుడు, గదిలో గాలి వీచనప్పుడు, విపరీతమైన చెమటలు పట్టేస్తుంటాయి. దీంతో కొందరు నాకేదో అయిపోతుందని భయానికిలోను అవుతారు. అయితే దీని గురించి భయపడాల్సిన పని లేదు. చెమట ద్వారా శరీర ఉష్ణోగ్రత సమతుల్యంగా ఉంటుంది.ఈ చెమట ఎలా వచ్చినా అది శరీరానికి మంచిదే, ఒక వేళ అతిగా చెమటలు వచ్చి, ఇబ్బందిగా అనిపిస్తే గ్లాస్ వాటర్ తాగాలని సూచిస్తున్నారు నిపుణులు.

## ఐస్ క్రీమ్ తినడం మంచిదే కానీ.....!



సమ్మర్ వచ్చేసింది. ఈ సీజన్‌లో చాలా మంది ఐస్ క్రీమ్ తినడానికి ఎక్కువగా ఇంట్రెస్ట్ చూపిస్తారు. అంతే కాకుండా తినడానికి చాలా టేస్టీగా ఉండటంతో చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు ఐస్ క్రీమ్స్ ఇష్టంగా తింటూ ఉంటారు.అయితే కొంత మంది ఐస్ క్రీమ్ అస్సలే తినకూడదు, ఇది ఆరోగ్యానికి మంచిది కాదు అని చెబుతుంటారు.ముఖ్యంగా చిన్న పిల్లలు అస్సలే ఐస్ క్రీమ్ తినకూడదు, దీని వలన అనేక అనారోగ్య సమస్యలు వస్తుంటాయని అంటారు. కానీ ఐస్ క్రీమ్ మనం అనుకున్నంత చెడేమి కాదు ఇది ఆరోగ్యానికి మంచిదే అనే ఓ సర్వేలో వెల్లడైంది. ఐస్ క్రీమ్‌లో కాల్షియం, మెగ్నీషియం,బీ12 విటమిన్స్, రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేసే ప్రోటీన్స్ అధికంగా ఉంటాయి. ముఖ్యంగా పాలు, క్రీమ్ అనేది ఐస్ క్రీమ్‌లో అధికంగా ఉంటుంది. ఇందులో ఉండే విటమిన్ ఎ,కోలీన్‌ను కలిగి ఉంటుంది. ఇది కంటి చూపు మెరుగు పరచడం, రోగనిరోధక శక్తి,మెదడు అభివృద్ధికి తోడ్పడుతుందంట. అంతే కాకుండా ఐస్ క్రీమ్ తినడం వలన ఈజీగా బరువు కూడా తగ్గొచ్చు అంటున్నారు నిపుణులు. అలాగే, మానసిక స్థితి మెరుగుపరచడం, శరీరానికి హైడ్రేషన్ అందించడం, జీర్ణశక్తి మెరుగుపరచడంలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుంది. అందువలన ఐస్ క్రీమ్ తినడం ఆరోగ్యానికి మంచిదే కానీ, మితంగా తినాలని చెబుతున్నారు వైద్యులు. అంతే కాకుండా,నాన్ డెయిరీ ఉత్పత్తులను గుర్తించి మీరు తీసుకునే ఫుడ్ ఐటమ్స్ ఎంపిక చేసుకోవాలి, లేకపోతే అనారోగ్య సమస్యల బారిన పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. కానీ ఐస్ క్రీమ్ మనం అనుకున్నంత చెడేమి కాదు ఇది ఆరోగ్యానికి మంచిదే అనే ఓ సర్వేలో వెల్లడైంది. ఐస్ క్రీమ్‌లో కాల్షియం, మెగ్నీషియం,బీ12 విటమిన్స్, రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్ చేసే ప్రోటీన్స్ అధికంగా ఉంటాయి. ముఖ్యంగా పాలు, క్రీమ్ అనేది ఐస్ క్రీమ్‌లో అధికంగా ఉంటుంది. ఇందులో ఉండే విటమిన్ ఎ,కోలీన్‌ను కలిగి ఉంటుంది.

## ఈ రోగానికి మందే లేదు..
## సెల్ఫ్ మోటివేషన్ చేసుకోవాల్సిందే




నా పుట్టకనే ఒక వ్యర్థం, నా బతుకు వేస్ట్, నేను ఏం సాధించలేను, నా వల్ల కాదు అనే ఆలోచనలు మీలో ఉన్నాయా? అయితే ఈ ఆత్మన్యూనతతో బాధ పడేవారు ఎప్పుడు కూడా నిజంగా ఏది సాధించలేరు. మీరు ఆనందంగా, సంతోషంగా ఉండాలంటే వీటిని వదిలిపెట్టాలి. అవి వదిలిపెట్టేవరకు మీ జీవితం నరకంగానే ఉంటుంది. ఈ ఆత్మన్యూనత 20 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉన్నవారిలో ఎక్కువగా ఉంటుందట. ఇదొక రకంగా చెప్పాలంటే మానసిక వ్యాధి. దీనికి ఔషధం కూడా ఉండదు. మీరు మారడం తప్ప. నేను తక్కువ కాదు, నేను కూడా ఏదైనా సాధిస్తాను, నాలో ఎలాంటి లోపం లేదు, అందరితో సమానంగా పనిచేయగలను, సాధించగలను అని నమ్మినప్పుడు మాత్రమే మీలో ఉన్న ఆత్మన్యూనతకు చికిత్స లభిస్తుంది. అయితే వీరిని భరించడం చాలా కష్టం. ఎంత సర్దిచెప్పినా మళ్లీ అదే రాగం ఎత్తుకుంటారు. పరిస్థితులకు రాజీపడి బతుకుతుంటారు. ఒకసారి పుట్టామంటే ఏదో ఒకటి సాధించాలి. లేదంటే సాధించేలా కృషి చేయాలి. అప్పుడే మన జీవితానికి అర్థం. ఇక ఈ ఆత్మన్యూనత అతిథి లాగా వచ్చి పోదు. వస్తుంది నిత్యం అలాగే ఉంటుంది. ఎవరైన మోటివేట్ చేస్తే కాస్త దూరం వెళ్లినట్టే వెళ్లి తిరిగి మళ్లీ వస్తుంది. అవి వదిలిపెట్టేవరకు మీ జీవితం నరకంగానే ఉంటుంది. ఈ ఆత్మన్యూనత 20 నుంచి 35 సంవత్సరాల మధ్య ఉన్నవారిలో ఎక్కువగా ఉంటుందట. ఇదొక రకంగా చెప్పాలంటే మానసిక వ్యాధి. దీనికి ఔషధం కూడా ఉండదు. మీరు మారడం తప్ప. నేను తక్కువ కాదు, నేను కూడా ఏదైనా సాధిస్తాను, నాలో ఎలాంటి లోపం లేదు, అందరితో సమానంగా పనిచేయగలను, సాధించగలను అని నమ్మినప్పుడు మాత్రమే మీలో ఉన్న ఆత్మన్యూనతకు చికిత్స లభిస్తుంది. అయితే వీరిని భరించడం చాలా కష్టం.అందుకే ఈ ఆత్మన్యూనతకు మీరే డాక్టర్ అవ్వండి. అప్పుడే మీరు అనుకున్న లక్ష్యాన్ని సాధించగలరు. ఆత్మన్యూనత పోవాలంటే మిమ్మల్ని మీరు ప్రేమించాలి. మిమ్మల్ని మీరు గౌరవించుకోవాలి. మీరు తీసుకున్న నిర్ణయాల పట్ల మీకే ఒక అవగాహన, అంకిత భావం ఉండాలి. అప్పుడే మిమ్మల్ని ఎదుటివారు ప్రేమిస్తారు. గౌరవిస్తారు. అయినా మిమ్మల్ని మీరే నమ్మకపోతే ఇతరులు ఎలా నమ్ముతారు? ఒకసారి ఇది ఆలోచించండి. మీకు కూడా అందరిలాగా ముందుకు వెళ్లాలి అనిపిస్తే మీలో ఉన్న భయాన్ని, పిచ్చి పిచ్చి ఆలోచనలను పక్కకు పెట్టండి. ధైర్యాన్ని నింపుకోండి.

# మధ్యాహ్న సూర్యుడికి శోభిత సవాల్



కర్లీ హెయిర్ తో గుండె గిల్లుతుంది శోభిత. ఈ అందమైన తెలుగమ్మాయి కీర్తి విశ్వవిఖ్యాతం అయింది. సైలెంటుగా ప్రతిభతో దూసుకుపోతోంది తెనాలమ్మాయ్. గూఢచారి, మేజర్, ది నైట్ మేనేజర్, మేడ్ ఇన్ హెవెన్.. ఇలా వరుసగా ప్రయోగాత్మక చిత్రాల్లో విషయం ఉన్న పాత్రలతో మెప్పించిన శోభిత తదుపరి హాలీవుడ్ సినిమా 'మంకీ మ్యాన్'లో కనిపించనుంది. ఈ చిత్రంలో స్లమ్ డాగ్ మిలియనీర్ ఫేం దేవ్ పటేల్ కథానాయకుడిగా నటించాడు. మూవీ త్వరలో విడుదలకు రానుంది.ఈ సందర్భంగా తన సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉన్న శోభిత మరోవైపు వరుస ఫోటోషూట్లను సోషల్ మీడియాల్లో షేర్ చేస్తోంది. తాజాగా శోభిత షేర్ చేసిన ఓ ఫోటోగ్రాఫ్ యువతరం గుండెల్లో గిలిగింతలు పెడుతోంది. ఈ ఫోటోషూట్ కి ప్రత్యేకించి థీమ్ ఉంది. ఎంచుకున్న థీమ్ కి తగ్గట్టే శోభిత డార్క్ మోడ్ లో రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చింది.మధ్యాహ్న సూర్యుడు కర్లీ హెయిర్ స్పైసీ లంచ్... అంటూ ట్యాగ్ ని జోడించి ఈ అందమైన ఫోటోషూట్ ని శోభిత షేర్ చేసింది. ఎంపిక చేసుకున్న థీమ్ ని బట్టి మధ్యాహ్నం వేళ సూర్యుని కాంతి చీకటి ప్రదేశంలో పడినప్పుడు అక్కడ చిత్రీకరించిన ఫోటోషూట్ ఇదని భావించాలి. డార్క్ థీమ్ ఒక వైపు సూర్యుని కాంతి మరోవైపు హైలైట్ గా కనిపిస్తున్నాయి ఈ ఫోటోషూట్ లో.అంతకుమించి శోభిత అందచందాలు మతులు చెడగొడుతున్నాయి. పింక్ టైట్ టాప్ ధరించిన శోభిత, ప్రయోగాత్మక బాటమ్ లైన్ తో మెరిపిస్తోంది. తన కర్లీ హెయిర్ స్టైల్ అంతే కవ్విస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. మధ్యాహ్న సూర్యుడికి శోభిత సవాల్ విసిరింది.. చాలా బావుంది.. అంటూ అభిమానులు పొగిడేస్తున్నారు.తాజా చిత్రం 'మంకీ మ్యాన్' గురించి శోభిత ఇలా చెప్పింది. "మంకీ మ్యాన్‌లో సీత అనే కాల్ గర్ల్‌గా నటించాను. వేశ్యలు అందంగా కనిపించే సంక్లిష్టమైన మనుషులు. అలాంటి పాత్రలో నటించగలనని నమ్మి దేవ్ అవకాశం కల్పించడం నిజంగా ఒక గౌరవం... ఏదైనా నాకు స్ఫూర్తినిస్తే లేదా కథకు నేను డ్రైవ్ చేయగలిగిన .. కొంత విలువ ఉంటే, నేను ఆ పాత్రతో కలిసి ఉండాలనుకుంటాను.." అని శోభిత నర్మగర్భంగా వ్యాఖ్యానించింది.

# పెళ్లి గురించి ప్రచారం అక్కర్లేదనుకున్నాం



నటి తాప్సీఇటీవలే వివాహబంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని సీక్రెట్‌గా ఉంచడంపై ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. అది పూర్తిగా వ్యక్తిగత వ్యవహారమన్నారు.


'నా వివాహానికి సంబంధించిన విషయాలను వెల్లడించి అందరిలో ఆసక్తి పెంచాలని అనుకోవడం లేదు. దాని గురించి అందరూ చర్చించుకోవడం నాకు ఇష్టం లేదు. అందుకే బయటకు చెప్పలేదు. ఇది నా అభిప్రాయం మాత్రమే. ఈ విషయంలో నా భర్తకు మరో అభిప్రాయం ఉండొచ్చు. అందుకే మేము దీని గురించి మీడియా, సోషల్ మీడియాలో చెప్పలేదు. పెళ్లి చేసుకున్న సంగతిని ఎప్పటికీ రహస్యంగా ఉంచాలనే ఉద్దేశం మాకు లేదు. నా సన్నిహితులు, కుటుంబసభ్యులు మొదటి నుంచి దీనిలో భాగమయ్యారు. వాళ్లకు అన్నీ తెలుసు. వాళ్ల అంగీకారంతోనే చేసుకున్నాం. పెళ్లి అనేది జీవితంలో ఒకేసారి జరుగుతుంది. దాన్ని ఆనందంగా చేసుకోవాలని నిర్ణయించుకున్నా. ఆర్భాటాలకు చోటివ్వకుండా కొందరి సమక్షంలో ఒక్కటయ్యాం. నా పెళ్లి ఫొటోలు, వీడియోలను కూడా పంచుకోవడానికి ప్రస్తుతం సిద్ధంగా లేను. భవిష్యత్తులో అందరికీ షేర్ చేయాలనుకుంటే అప్పుడు పోస్ట్ చేస్తాను' అని చెప్పారు. మార్చి 23న ఉదయ్‌పూర్‌లో తాప్సీ-మథియాస్ బో వివాహం జరిగింది. ఇటీవల వీరి పెళ్లి వీడియో లీకవ్వగా అది వైరల్‌గా మారింది

# ఆ రెండు పడితే సమంతకు ఇక తిరుగులేదంతే..!



రోజుకొక కొత్త హీరోయిన్ ఇండస్ట్రీకి అడుగుపెడుతున్న ఈ టైం లో సీనియర్ స్టార్ హీరోయిన్స్ కు కూడా డిమాండ్ బాగానే ఉంది. కోలీవుడ్ లో ఇప్పటికీ త్రిష, నయనతార తమ ఫాం కొనసాగిస్తుండగా తెలుగులో మాత్రం ఆ జోరు కాస్త తగ్గింది. అయితే అనుష్క, సమంత లాంటి హీరోయిన్స్ వరుస సినిమాలు చేస్తే పరిస్థితి మరోలా ఉండేది కానీ వారి పర్సనల్ రీజన్స్ వల్ల సినిమాలకు టైం తీసుకు ంటున్నారు.ముఖ్యంగా సమంత యశోద, శాకుంతలం తర్వాత విజయ్ దేవరకొండ ఖుషి కోసం చాలా టైం తీసుకుంది. మయోసైటిస్ వల్ల కొన్నాళ్లు రెస్ట్ తీసుకున్న సమంత రెండేళ్లు దాని వల్ల బాధపడి ఇప్పుడు మళ్లీ సెట్ రైట్ అయ్యింది. తను తిరిగి ఫాంలోకి వచ్చానని చెప్పేలా అమ్మడు వరుస ఫోటో షూట్స్ సోషల్ మీడియాలో స్పెషల్ డిస్కషన్స్ గా మారాయి.సమంత ప్రస్తుతం సిటాడెల్ వెబ్ సీరీస్ లో నటించింది. ఆ తర్వాత మరో సినిమాకు సైన్ చేయలేదు. కాకపోతే రెండు భారీ సినిమాల్లో సమంత నటించే ఛాన్స్ ఉందని టాక్. అందులో ఒకటి తెలుగు సినిమా కాగా మరొకటి తమిళ సినిమా అని టాక్. తెలుగులో అల్లు అర్జున్ అట్లీ కాంబో సినిమాలో సమంత హీరోయిన్ గా తీసుకోవాలని ప్లాన్ ఉందట. అల్లు అర్జున్ సమంత సన్నాఫ్ సత్యమూర్తి సినిమా చేశారు. ఆ సినిమా సూపర్ హిట్ అయ్యింది. పుష్ప 1 లో కూడా సమంత ఉ అంటావా సాంగ్ తో ఒక ఊపు ఊపేసింది.సమంత తనకు లక్కీనే కాబట్టి అల్లు అర్జున్ నో చెప్పే ఛాన్స్ లేదు. అట్లీ డైరెక్షన్ లో పాన్ ఇండియా రేంజ్ లో తెరకెక్కనున్న ఈ సినిమా లో నటించే హీరోయిన్ ఎవరన్నది ఫైనల్ కావాల్సి ఉంది. మరోపక్క సమంత దళపతి విజయ్ నెక్స్ట్ సినిమాలో కూడా నటించే ఛాన్స్ ఉందని టాక్. ప్రస్తుతం వెంకట్ ప్రభు డైరెక్షన్ లో జి.ఓ.ఏ.టి సినిమా చేస్తున్న విజయ్ ఆ తర్వాత హెచ్.వినోద్ డైరెక్షన్ లో సినిమా ఫిక్స్ చేసుకున్నాడు.ఈ సినిమాలో సమంతని హీరోయిన్ గా ఎంపిక చేశారని కోలీవుడ్ మీడియా టాక్. ఆల్రెడీ సమంత విజయ్ తో కూడా అంతకుముందు నటించి మెప్పించింది. రెండేళ్ల గ్యాప్ తో రీ ఎంట్రీ ఇస్తున్న సమంత తెలుగులో అల్లు అర్జున్, తమిళంలో విజయ్ సినిమాలు చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తుంది. ఈ రెండు సినిమాలు పడితే సమంత మళ్లీ తిరిగి కెరీర్ స్ట్రాంగ్ చేసుకునే ఛాన్స్ ఉంటుంది. సో ఈ రెండు సినిమాలు పడితే మాత్రం సమంతకు తిరుగు ఉండదని చెప్పొచ్చు.

# త్వరలోనే సలార్-2 షూటింగ్




ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ పార్ట్-1: సీజ్ ఫైర్' గతేడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకొని కలెక్షన్ల వర్షం కురిపించింది. దేవాగా ప్రభాస్, వరద రాజమన్నార్‌గా పృథ్వీరాజ్ సుకుమారన్ ఆకట్టుకున్నారు. దీని రెండో భాగం ఎప్పుడొస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ విషయంపై నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ అప్‌డేట్ ఇచ్చారు. మరికొన్ని రోజుల్లో దీని షూటింగ్ ప్రారంభం కానుంది. ప్రశాంత్ నీల్ చాలా జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నారు. 'సలార్2' కచ్చితంగా 2025లో విడుదలవుతుంది. తేదీ మాత్రం దర్శకనిర్మాతల నిర్ణయంపై ఆధారపడి ఉంది. దీనికి సంబంధించిన కొన్ని సీక్వెన్స్‌లను పూర్తి చేయడానికి నేను 'ఎల్2: ఎంపురాన్' నుంచి కొన్ని రోజులు బ్రేక్ తీసుకోవాలి' అని చెప్పారు. ఇటీవల నటుడు బాబీసింహా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సలార్ పార్ట్2 కథ సిద్ధంగా ఉందని.. ఏప్రిల్‌లో చిత్రీకరణను ప్రారంభించాలని భావిస్తున్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. దీంతో త్వరలోనే ఈ ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళ్తుందని అభిమానులు భావిస్తున్నారు. పార్ట్ 2ను 'శౌర్యాంగ పర్వం' పేరుతో తెరకెక్కించనున్నారు. ఎన్నో ప్రశ్నలతో మొదటి భాగాన్ని ముగించిన ప్రశాంత్ నీల్.. రెండో పార్ట్‌లో వాటికి ఎలాంటి సమాధానాలు చెప్పనున్నారు. ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి 2898 ఏడీ'లో నటిస్తున్నారు. దీని చిత్రీకరణ తుది భాగానికి చేరుకుంది. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం వేసవి కానుకగా మే 9న

# పెట్టుబడిదారులకు గుడ్ న్యూస్.. ఆర్బీఐ ప్రత్యేకమైన యాప్

ప్రభుత్వ సెక్యూరిటీలు, ప్రభుత్వ బాండ్లలో పెట్టుబడులు పెట్టాలనుకునే వారికి గుడ్ న్యూస్. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) అలాంటి వారి కోసం ప్రత్యేకమైన యాప్ ను రూపొందించింది. దీని ద్వారా పెట్టుబడులు పెట్టడం, వాటిని ట్రాక్ చేయడం చాలా సులభతరం కానుంది. త్వరలోనే ఈ యాప్ వినియోగదారులకు అందుబాటులోకి రానుంది. దీని గురించి ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడుతూ పెట్టుబడిదారుల సౌలభ్యం కోసం రిటైల్ డైరెక్ట్ పోర్టల్ ను మొబైల్ అప్లికేషన్ రూపంలో తీసుకొచ్చినట్లు చెప్పారు. దీనిలో పెట్టుబడిదారులు కొనుగోళ్లతో పాటు విక్రయాలు చేయొచ్చని, ప్రక్రియ చాలా సులభతరం చేసినట్లు చెప్పారు. ఈ క్రమంలో ఆర్బీఐ రిటైల్ డైరెక్ట్ స్కీమ్ అంటే ఏమిటి? దానిలో పెట్టుబడులు ఎలా? మొబైల్ యాప్ లో ఏముంటాయి? వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. 2021, నవంబర్ లో ప్రారంభమైన ఆర్బీఐ రిటైల్ డైరెక్ట్ స్కీమ్, వ్యక్తిగత పెట్టుబడిదారులకు ఆర్బీఐ లో గిల్ట్ ఖాతాలను నిర్వహించడానికి, ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టడానికి యాక్సెస్ను అందిస్తుంది. ఈ పథకం పెట్టుబడిదారులను ప్రాథమిక వేలంలో సెక్యూరిటీలను కొనుగోలు చేయడానికి అలాగే నెగోషియేటెడ్ డీలింగ్ సిస్టమ్ ఆర్డర్ మ్యాచింగ్ సిస్టమ్ (ఎన్డీఎస్-ఓఎం) ప్లాట్ఫారమ్ ద్వారా సెక్యూరిటీలను కొనుగోలు చేయడానికి/అమ్మడానికి వీలు కల్పిస్తుంది. ఆర్బీఐ నాన్-బ్యాంక్ పేమెంట్ సిస్టమ్ ఆపరేటర్లను సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ (సీబీడీసీ) వాలెట్ ను అందించడానికి దాని విస్తృత వినియోగాన్ని ప్రోత్సహించడానికి అనుమతిస్తుంది. 2024-25 సంవత్సరానికి గాను 14.13 లక్షల కోట్ల రూపాయల స్థూల మార్కెట్ రుణం కోసం ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో రూ.7.5 లక్షల కోట్లు అంటే 53 శాతం మొదటి అర్ధభాగం (హెచ్1) లో రుణంగా తీసుకోవాల్సి ఉంది. ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడుతూ బహుళ-ఛానల్ లావాదేవీలను నిర్వహించడంలో సీబీడీసీ ప్లాట్ఫారమ్ స్థితిస్థాపకతను పరీక్షిస్తూనే, వినియోగదారు యాక్సెస్ను మెరుగుపరచడానికి, యాక్సెస్ చేయగల ఎంపికల శ్రేణిని విస్తృతం చేయడానికి ఈ చొరవ ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రయత్నానికి మద్దతుగా సిస్టమ్లో సర్దుబాట్లు అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.





# మస్క్ పర్యటనలో స్టార్లింక్ ప్రస్తావన....?




ప్రపంచ ఎలక్ట్రిక్కార్ల దిగ్గజ సంస్థ టెస్లా చీఫ్ ఎలాన్ మస్క్ ఏప్రిల్ 21న భారత్కు రానున్నారు. ఈ తరుణంలో భారత్లో టెస్లా ప్లాంట్ తయారీకి సంబంధించిన అంశాలు చర్చించనున్నట్లు తెలిసింది.దాంతోపాటు ప్రధానితో చర్చలు జరుపనున్నట్లు సమాచారం. అయితే కేవలం టెస్లా అంశమే కాకుండా మస్క్ కీలక ప్రాజెక్ట్ అయిన శాటిలైట్ ఇంటర్నెట్ సేవలందించే స్టార్లింక్ను కూడా ఇండియాలో ప్రవేశపెట్టేలా అధికారులతో చర్చలు జరుపనున్నట్లు కొన్ని మీడియా కథనాల ద్వారా తెలిసింది. స్టార్లింక్ శాటిలైట్ ఇంటర్నెట్ యూనిట్కు సంబంధించి లైసెన్స్ ప్రక్రియ ఇప్పటికే టెలికమ్యూనికేషన్స్ విభాగం(డీఓటీ) పరిశీలనలో ఉంది. ఇటీవల శాటిలైట్ కమ్యూనికేషన్ సేవల కోసం లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్ఓఐ), ట్రయల్ స్పెక్ట్రమ్పై పని చేసేందుకు డీఓటీ లైన్ క్లియర్ చేసినట్లు తెలిసింది. స్టార్లింక్ లైసెన్స్ కోసం గతంలోనే ఆ సంస్థ గ్లోబల్ మొబైల్ పర్సనల్ కమ్యూనికేషన్ బై శాటిలైట్ సర్వీసెస్ లైసెన్స్(జీఎంపీసీఎస్) కోసం దరఖాస్తు చేసింది. అయితే డేటా స్టోరేజీ, ట్రాన్స్ఫర్ విషయంలో సంతృప్తికర సమాధానం ఇవ్వకపోవడంతో లైసెన్స్ రద్దు అయింది.

## నెం.1 లా స్కూల్ గా శ్రేణీకరించబడిన జిందాల్ గ్లోబల్ లా స్కూల్




**హైదరాబాద్ :** ఒక అపూర్వమైన సాధన, గుర్తింపులో, ఓ.పి. జిందాల్ గ్లోబల్ విశ్వవిద్యాలయంలోని జిందాల్ గ్లోబల్ లా స్కూల్ వరుసగా 5వ సంవత్సరం కూడా భారతదేశంలోనే నెం. 1 లా స్కూల్ గా శ్రేణీకరించబడింది. ప్రపంచంలో 72వ ర్యాంకులో నిలుపబడింది. దీనితో ఇది ప్రపంచములోనే ఉత్తమ-100 లా స్కూల్స్ లో ఒకటి అయ్యింది. ఈసందర్భంగా ఓపీ జిందాల్ గ్లోబల్ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక కులపతి నవీన్ జిందాల్ మాట్లాడుతూ... ప్రతిష్ఠాత్మక క్యూఎస్ ప్రపంచ విశ్వవిద్యాలయం ర్యాంకింగ్స్ లో దేశంలోనే ఉత్తమ లా స్కూల్ గా జేజిఎల్ఎస్ గుర్తించబడిన స్థిరత్వం నిజానికి భారతదేశంలో ప్రపంచ-స్థాయి విద్యను అందించాలనే తన లక్ష్యం నుండి ఎప్పుడు చెదరలేదనే అంశాన్ని సూచిస్తుందన్నారు. తన ఉనికి కేవలం ఒక దశాబ్దంలో భారతదేశపు నెం.1 లా స్కూల్ గా జేజిఎల్?ఎస్ ఆవిర్భావం దేశంలోని యువతలో నాణ్యమైన విద్య కోసం తృష్ణను కూడా సూచిస్తుందన్నారు. వారి ఆకాంక్షలను పూర్తి చేయడంలో జేజిఎల్?ఎస్ విజయం సాధించడం తనకెంతో గర్వ కారణమన్నారు. ఓపీ జిందాల్ విశ్వవిద్యాలయం వ్యవస్థాపక ఉప కులపతి ప్రొ. (డా.) సి. రాజ్ కుమార్ మాట్లాడుతూ%ొూ% జిందాల్ గ్లోబల్ లా స్కూల్ (జేజిఎల్?ఎస్) సబ్జెక్ట్ ద్వారా క్యూఎస్ ప్రపంచ విశ్వవిద్యాలయ ర్యాంకులు 2024 లో వరుసగా ఐదు సంవత్సరాలు నెం. 1 గా ర్యాంకింగ్ చేయబడిందని షేర్ చేయటానికి తాను ఎంతో సంతోషిస్తున్నానన్నారు. ప్రపంచవ్యాప్తంగా, జేజిఎల్?ఎస్ 72వ స్థానంలో నిలిచిందని, తద్వారా ప్రపంచపు ఉత్తమ-100 సంస్థల్లో ఒకటిగా నిలిచిన ఒకే ఒక్క భారతీయ లా స్కూల్ గా అయ్యిందన్నారు. ఇది జేజియూ, జేజిఎల్?ఎస్ కు ఒక శుభ ఘడియ అన్నారు. ప్రతిష్ఠాత్మక క్యూఎస్ ప్రపంచ విశ్వవిద్యాలయం ర్యాంకింగ్స్ లో దేశంలోనే ఉత్తమ లా స్కూల్ గా జేజిఎల్ఎస్ గుర్తించబడిన స్థిరత్వం నిజానికి భారతదేశంలో ప్రపంచ-స్థాయి విద్యను అందించాలనే తన లక్ష్యం నుండి ఎప్పుడు చెదరలేదనే అంశాన్ని సూచిస్తుందన్నారు. తన ఉనికి కేవలం ఒక దశాబ్దంలో భారతదేశపు నెం.1 లా స్కూల్ గా జేజిఎల్?ఎస్ ఆవిర్భావం దేశంలోని యువతలో నాణ్యమైన విద్య కోసం తృష్ణను కూడా సూచిస్తుందన్నారు. వారి ఆకాంక్షలను పూర్తి చేయడంలో జేజిఎల్?ఎస్ విజయం సాధించడం తనకెంతో గర్వ కారణమన్నారు.

# టిసిఎస్లో భారీగా తగ్గిన ఉద్యోగులు...




**న్యూఢిల్లీ :** దేశంలోనే అతిపెద్ద ఐటి కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్)లో ఉద్యోగుల సంఖ్య తగ్గింది. 2023 మార్చితో ముగిసిన త్రైమాసికంలో 1,759 ఉద్యోగులు తగ్గారు. గడిచిన 202324 ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఉద్యోగుల్లో 13,249 మంది మేర తగ్గారు. ఆ మొత్తం మంది మానేశారా..? లేకా తొలగించారా అనేది స్పష్టత లేదు. అంతకుముందు ఆర్థిక సంవత్సరంలో ఉద్యోగుల సంఖ్య నికరంగా 22,600 పెరగడం విశేషం. తాజా గణాంకాల ప్రకారం మార్చి 31 నాటికి టిసిఎస్లో 6,01,546 మంది ఉద్యోగులున్నారు. మొత్తం సిబ్బందిలో 35.6 శాతం మహిళలు కాగా..
152 దేశాలకు చెందినవారు ఉన్నారని టిసిఎస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సిఒఒ) ఎన్ గణపతి సుబ్రమణియన్ తెలిపారు. ఉద్యోగుల వలసల రేటు 12.5 శాతానికి తగ్గిందని టిసిఎస్ చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ మిలింద్ లక్కడ్ తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మెరుగైన పనితీరు కనబరిచిన వారికి రెండంకెల ఇంక్రిమెంట్ ఉంటుందని ఆయన వెల్లడించారు. గతేడాది కొత్త నియామకాలు 6,333కు తగ్గాయి. నాలుగో త్రైమాసికంలో కేవలం 821 మంది కొత్త ఉద్యోగులను మాత్రమే తీసుకుంది. గడిచిన ఆర్థిక సంవత్సరం మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో టిసిఎస్ నికర లాభాలు 9 శాతం పెరిగి రూ.12,434 కోట్లకు చేరాయి. ఇంతక్రితం ఏడాది క్యూ4లో రూ.11,058 కోట్ల లాభాలు నమోదయ్యాయి. ఇదే సమయంలో రూ.59,162 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ4లో రూ.61,237 కోట్లకు చేరింది. తుది డివిడెండ్ కింద ప్రతీ షేర్పై రూ.28 చెల్లించడానికి ఆ కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది.

## కొత్త, పాత పన్ను విధానాల్లో ఏది బెటర్..?

## పన్ను చెల్లింపుదారులకు మేలు కలిగించే నియమాలివే..!

ఐటీఆర్ ఫైల్ చేస్తున్నప్పుడు పన్ను చెల్లింపుదారులు కొత్త పన్ను విధానం, పాత పన్ను విధానం మధ్య ఆదాయపు పన్ను విధానాన్ని ఎంచుకోవాలి. పన్ను రేట్లు, ప్రయోజనాలు రెండు విధానాల్లో భిన్నంగా ఉంటాయి. విధానాలతో పాటు వాటి పన్ను రేట్లు, ఎవరు ఏమి ఎంచుకోవాలి అనే పూర్తి వివరాలను తెలుసుకుందాం. ల 2023 బడ్జెట్లో కొత్త పన్ను విధానంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ. 50,000 నుండి రూ. 3 లక్షలకు పెంచారు. అసెస్మెంట్ ఇయర్ 2024-25 (లేదా ఎఫ్వై 2023-24) ఆదాయపు పన్ను రిటర్న్ల (ఐటీఆర్) ఆన్లైన్ ఫైలింగ్ ఐటీఆర్-1, ఐటీఆర్-2 కోసం ఈ-ఫైలింగ్ ఫారమ్లను ప్రారంభించింది. ఈ నేపథ్యంలో ఐటీఆర్ ఫైల్ చేస్తున్నప్పుడు పన్ను చెల్లింపుదారులు కొత్త పన్ను విధానం, పాత పన్ను విధానం మధ్య ఆదాయపు పన్ను విధానాన్ని ఎంచుకోవాలి. పన్ను రేట్లు, ప్రయోజనాలు రెండు విధానాల్లో భిన్నంగా ఉంటాయి. విధానాలతో పాటు వాటి పన్ను రేట్లు, ఎవరు ఏమి ఎంచుకోవాలి అనే పూర్తి వివరాలను తెలుసుకుందాం. 2023 బడ్జెట్లో కొత్త పన్ను విధానంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ. 50,000 నుండి రూ. 3 లక్షలకు పెంచారు. ఆదాయపు పన్ను చట్టం 1961లోని





సెక్షన్ 87 ఏ కింద రాయితీని కూడా రూ. 5 లక్షల నుంచి రూ. 7 లక్షలకు పెంచారు. రూ. 7 లక్షల వరకు సంపాదిస్తున్న వారు కొత్త పన్ను విధానంలో ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఇది కాకుండా ఆదాయపు పన్నుపై 4 శాతం ఆరోగ్య, విద్య సెస్ విధిస్తారు. అయితే పన్ను చెల్లింపుదారులు పాత పన్ను విధానాన్ని లేదా కొత్త పన్ను విధానాన్ని ఎంచుకునే అవకాశం ఉన్నా డిఫాల్ట్ పథకంగా కొత్త పన్ను విధానంగా ఉంటుంది. కొత్త పన్ను విధానంలో నివాసి వ్యక్తి (నికర ఆదాయం రూ. 7 లక్షలకు మించని వ్యక్తి) సెక్షన్ 87ఏ కింద రాయితీని పొందవచ్చు. రాయితీ మొత్తం ఆదాయపు పన్నులో 100 శాతం లేదా రూ. 25,000, ఏది తక్కువైతే అది.

## అత్యధిక మైలేజ్ ఇచ్చే కార్లు ఇవే...!



కొత్త కారు కొనుగోలు చేసేటప్పుడు కొందరు మైలేజ్ విషయంలో ఇంట్రస్ట్ పెడుతారు. ధర గురించి ఆలోచించకుండా మైలేజ్ ఎక్కువ ఇచ్చే కార్లు ఏవో తెలుసుకుంటారు.ఇప్పటి వరకు మారుతి కంపెనీకి చెందిన ఆల్టో కే 10 పెట్రోల్ వేరియంట్ లో 22 కిలోమీటర్లు అత్యధికంగా మైలేజ్ ఇచ్చింది. దీనినిమించిన కారు లేదని చాలా మంది భావించారు. కానీ ఆల్టో కంటే ఎక్కువ మైలేజ్ ఇచ్చే కార్లు ఉన్నాయి. ఇందులో ఉండే ఇంజిన్ పవర్ తో దూసుకుపోతాయి. ఆ కార్ల వివరాలేవో తెలుసుకుందాం..టయోటా కంపెనీ నుంచి ఆకట్టుకునే మోడళ్ల ఎన్నో వచ్చాయి. వీటిలో అర్బన్ క్రూజర్ వెరీ ఇంప్రెస్ అన్నట్లుగా ఉంది. ఇందులో డ్యూయెల్ టోన్ కలర్స్, ఫాగ్ లైట్లు ఆకర్షణీయంగా ఉంటాయి. ఈ కాంపాక్ట్ ఎస్ యూవీ ట్విన్ స్లాట్ గ్రిల్, ఫాక్స్ బార్, స్కిడ్ ప్లేట్ తో పాటు 16 అంగుళాల డైమంట్ కట్ అల్లాయ్ వీల్స్ ఉన్నాయి. దీనిని రూ.16.66 లక్షల ప్రారంభ ధరతో విక్రయిస్తున్నారు. ఇది హైరైడర్ బలమైన హైబ్రిడ్ తో 27.97 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. మారుతికి సుజుకీ కార్లు ప్రత్యేకంగా ఉంటాయి. ఇప్పటి వరకు ఆల్టో మాత్రమే ఎక్కువ మైలేజ్ ఇచ్చే కారుగా గుర్తింపు పొందొంది. కానీ ఇదే కంపెనీకి చెందిన గ్రాండ్ విటారా లీటర్ కు 27.97 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. దీనిని రూ.18.43 లక్షల ప్రారంభ ధరతో విక్రయిస్తున్నారు. గ్రాండ్ విటారా 87 బీహెచ్ పీ పవర్ తో పాటు 122 ఎన్ ఎం టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. హెూండా సిటీకి చెందిన eHEV మైలేజ్ విషయంలో ముందంజలో ఉంది. హైబ్రిడ్ పవర్ ట్రెయిన్ తో నడిచే దీని ఇంజిన్ 27. 13 కిలోమీటర్ల వరకు మైలేజ్ ఇస్తుంది. దీనిని రూ.20.55 లక్షల ప్రారంభ ధరతో విక్రయిస్తున్నారు. మారుతికి చెందిన మరో కారు ఎక్కువ మైలేజ్ ఇచ్చే కారుగా నిలిచింది. అదే ఇన్విక్టో.

## ఏఐ మానవ మేధను అధిగమించలేదు : ఏఐ గాడ్ఫాదర్ వెల్లడి



ఓపెన్ఏఐ ఎప్పుడైతే ఇంటరాక్టివ్ జనరేటివ్ ఏఐ టూల్ చాట్జీపీటీని లాంచ్ చేసిందో అప్పటినుంచి ఏఐ టెక్ పరిశ్రమలో హాట్ డిబేట్గా మారింది. మానవాళిపై ఏఐ ప్రభావం, లేటెస్ట్ టెక్నాలజీతో కొలువుల కోత నుంచి ఈ టెక్నాలజీ పని విధానాన్ని ఎలా ప్రభావితం చేస్తుందనే అంశాలపై టెక్ దిగ్గజాల నుంచి పరిశ్రమ నిపుణుల వరకూ చర్చ సాగిస్తున్నారు. ఇక మరో ఐదేండ్లలో ఏఐ మానవ మేధస్సును అధిగమిస్తుందని ఎక్స్ బాస్ ఎలన్ మస్క్ అంచనా వేశారు. వచ్చే ఏడాది నుంచే మానవుడి కంటే ఏఐ తెలివిగా వ్యవహరించడం ప్రారంభిస్తుందని మస్క్ ఇటీవల ట్వీట్ చేశారు.

# కొడంగల్ మీద మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే: హరీష్ రావు



హైదరాబాద్: కొడంగల్ మీద మళ్లీ ఎగిరేది గులాబీ జెండానే అని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. కొడంగల్‌లో జర్నలిస్టులకు కూడా బెదిరింపులు వచ్చాయని మండిపడ్డారు. కొడంగల్‌కు కెసిఆర్ ఎన్నో మంచి పనులు చేశారని, కరివెన ప్రాజెక్టు పూర్తి చేశామని, కాలువ తవ్వితే నీళ్లు వస్తాయన్నారు. కరివెను ప్రాజెక్టు కాలువ పనుల టెండర్లను సిఎం రేవంత్ రెడ్డి రద్దు చేశారని మండిపడ్డారు. కొడంగల్ పర్యటిస్తున్న హరీష్ రావు మీడియాతో మాట్లాడారు. ఆరు గ్యారంటీలు%౩% 13 హామీలు ఇచ్చి కాంగ్రెస్ మోసం చేసిందని దుయ్యబట్టారు. గెలిచినా ఓడినా ప్రజల మధ్య ఉండేది బిఆర్ఎస్ అని, పదేళ్లు అధికారంలో లో ఉంటూ ప్రజల కోసం పని చేశామని, ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల కోసం పోరాటం చేస్తామన్నారు. బిఆర్ఎస్ ఏం చేసిందంటే వంద స్కీములు చెబుతారని, బిజెపి ఏం చేసిందో చెప్పగలరా? అని ప్రశ్నించారు. పేదలు, రైతులు, దళిత, గిరిజనులకు బిజెపి ఏమైనా చేసిందా? అని అడిగారు. బిజెపి పెట్రోల్ ధర వందకు పైగా పెంచిందని, రూ.350 ఉన్న గ్యాస్ ధరను వెయ్యికి పెంచింది బిజెపి కాదా? అని హరీష్ రావు నిలదీశారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని బిజెపి మోసం చేసిందని దుయ్యబట్టారు. బిజెపి చెప్పుకోవడానికి ఏమీలేక దేవుడి ఫొటోలు, చీరలు పంచుతున్నారని చురకలంటించారు. తెలంగాణకు మోడీ ప్రభుత్వం ఒక్క మెడికల్ కాలేజీ, నవోదయ స్కూల్ ఇవ్వలేదని, పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వలేదని, పాలమూరు లిఫ్ట్ పూర్తి చేస్తామని గత ఎన్నికల్లో పిఎం మోడీ హామీ ఇచ్చారని, ఐదు సంవత్సరాలు అయినా పాలమూరు లిఫ్టుకు కేంద్రం ఎందుకు అనుమతులు ఇవ్వలేదని అడిగారు. కల్యాణ లక్ష్మి కింద ఇస్తామన్న తులం బంగారం ఏమైందని రేవంత్‌ను సూటిగా హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఇవ్వకపోతే తాను ఇస్తానని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకా గాంధీ చెప్పిందని, ఎవరికైనా ఇచ్చిందా? అని నిలదీశారు. డిసెంబర్ 9నాడే రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారని, రుణమాఫీ అయిన వాళ్లంతా కాంగ్రెస్‌కు ఓటేయాలని పిలుపునిచ్చారు. రుణమాఫీ కాని వాళ్లంతా బిఆర్ఎస్‌కు ఓటు వేయాలని సూచించారు.

## మోడీ గ్యారంటీ అంటే ఏమిటి?

# నిలదీసిన విపక్షాలు



న్యూఢిల్లీ : "మోడీ కి గ్యారంటీ" అనే శీర్షికతో ఆదివారం విడుదలైన బీజేపీ మేనిఫెస్టోను విపక్ష నేతలు అనేక మంది తోసిపుచ్చారు. ప్రధాని గ్యారంటీ అంటే ఏమిటి ? అని ప్రశ్నించారు. దేశాన్ని 'అధోగతి' చేయడమే తప్ప మరేమీ లేదని కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి డి. రాజా ఎద్దేవా చేశారు. బీజేపీ ఆర్ఎస్ఎస్ ఉమ్మడిగా మతపరమైన ద్వేషాన్ని రెచ్చగొట్టడం, ఫాసిస్ట్ నియంతృత్వం సాగించడం తప్ప మరేమీ లేదు. ప్రజాస్వామ్యం, పార్లమెంట్, రాజ్యాంగం అంటే వారికి గౌరవం లేదని రాజా ధ్వజమెత్తారు. ఏం మేనిఫెస్టో ? మోడీ గ్యారంటీ అంటే జీరో వారంటీ అని తృణమూల్ కాంగ్రెస్ నేత డెరెక్ ఒబ్రియన్ తన ఎక్స్ పోస్ట్ ద్వారా విమర్శించారు. ఈ సందర్భంగా తాను రాసిన వ్యాసాన్ని ఉదహరించారు. 25 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, నల్లడబ్బు వెనక్కు తెస్తామని, తదితర హామీలు ఏమయ్యాయి? అని ఆ వ్యాసంలో బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీసిన అంశాలను పేర్కొన్నారు. రాష్ట్రీయ జనతా దళ్ నేత తేజస్వియాదవ్ ఉద్యోగాల కల్పన వంటి హామీలపై బీజేపీని ప్రశ్నించారు.
బీజేపీ మేనిఫెస్టోలో ఉద్యోగాల కల్పన కాని, ఉపాధి కానీ అలాంటి మాట లేదు. అలాగే ద్రవ్యోల్బణాన్ని తగ్గిస్తామని, లేదా నిర్మూలిస్తామని, నిరుద్యోగాన్ని, పేదరికాన్ని నిర్మూలిస్తామన్న ప్రసక్తే లేదని యాదవ్ విమర్శించారు. 60 శాతం వరకు ఉన్న యువతకు, 80 శాతం మంది రైతులకు , 6లక్షల 40 వేలకు మించి ఉన్న గ్రామాలకు ఏం ప్రయోజనమో మేనిఫెస్టోలో ఎక్కడ చెప్పలేదని ఆయన విమర్శించారు. వెనుకబడిన , పేద వర్గాల అభివృద్ధి గురించి లేదు. గరిష్ఠ సంఖ్యలో లోక్‌సభ ఎంపీలు వచ్చే రాష్ట్రాల అభివృద్ధి గురించి ఏం చెప్పలేదు. ఉద్యోగాలు, ఉపాధి, యువత, రైతులు, సైనికులు, గ్రామాలు గురించి మ్యేనిఫెస్టోలో పూర్తిగా విస్మరించాని తేజస్వియాదవ్ ధ్వజమెత్తారు. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలతో సతమతమవుతున్న అనిశ్చితి ప్రపంచంలో పటిష్టమైన, సుస్థిరమైన బీజేపీ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని మోడీ అభ్యర్థిస్తూన్నట్టు ఆదివారం బీజేపీ మేనిఫెస్ట్ విడుదల చేసిందని, అభివృద్ధి, సంక్షేమం గురించి లేకుండా ఎన్ఆర్‌సి వంటి వివాదాస్పద అంశాలతో ఈ మేనిఫెస్టో విడుదలైందని విపక్షాలు తీవ్రంగా విమర్శించాయి. 2019 మేనిఫెస్టోలో పేర్కొన్న వన్ నేషన్, వన్ ఎలెక్షన్ మోడల్, యూనిఫారం సివిల్ కోడ్ మళ్లీ ఇప్పటి మేనిఫెస్టోలో ప్రస్తావించారని , వీటి అమలుకు ఇప్పటికే గట్టి చర్యలు బీజేపీ ప్రభుత్వం తీసుకుంటోందని విమర్శించాయి.

# బీఎస్పి అధికారంలోకి వస్తే ప్రత్యేక రాష్ట్రంగా పశ్చిమ ఉత్తర్ ప్రదేశ్




ముజఫర్‌నగర్ : కేంద్రంలో తమ బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ ) అధికారం లోకి వస్తే పశ్చిమ ఉత్తర ప్రదేశ్‌ను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయడానికి గట్టి చర్యలు చేపడతామని బీఎస్పీ అధినేత్రి మాయావతి ఆదివారం కీలక ప్రకటన చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముజఫర్‌నగర్ బీఎస్పి అభ్యర్థిగా పోటీ చేస్తున్న దారాసింగ్ ప్రజాపతికి మద్దతుగా ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే, వోటింగ్ యంత్రాలు టాంపరింగ్ కాకుండా ఉంటే ఈసారి బీజేపీ మళ్లీ అధికారం లోకి రాదని ఆమె స్పష్టం చేశారు. బీజేపీ తన పాలనా కాలంలో ఎక్కువ కాలం కుబేరులను మరింత కుబేరులుగా చేయడానికే వెచ్చించిందని, మిగతా పార్టీలు కూడా వాణిజ్యవేత్తల ఆధారంగానే తమ పార్టీలను నడపడం , ఎన్నికల్లో పోటీకి నిలబడడం చేస్తున్నాయని ఎలెక్టోరల్ బాండ్ల డేటాలో ఈ విషయం వెల్లడైందని మాయావతి వ్యాఖ్యానించారు. వెనుకబడిన వర్గాలకు రిజర్వుఅయిన ఉద్యోగాల ఖాళీలను బీజేపీ భర్తీ చేయడం లేదని ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాలుగా కేంద్రం లోను, కొన్ని రాష్ట్రాల్లోను బీజేపీ అధికారంలోఉండడంతో ముస్లింల పురోగతి చాలావరకు ఆగిపోయిందని, మతం పేరుతో హింస ఇక్కడ పెరిగిందని ధ్వజమెత్తారు. జనరల్ కేటగిరిలో ఉన్న పేదలు కూడా బీజేపీ పాలనలో ఎలాంటి ప్రయోజనం పొందలేక పోయారని విమర్శించారు. ర్యాలీకి ముందు షహరాన్‌పూర్ జిల్లాలో ప్రజా బహిరంగ సభలో మాయావతి మాట్లాడారు. 2019 ఎన్నికల్లో బీఎస్పి 10 సీట్లు సాధించడానికి సమాజ్‌వాది పార్టీతో పొత్తు పెట్టుకుంది. ఈసారి ఒంటరిగా పోటీ చేస్తోంది.


# ఇరాన్, ఇజ్రాయిల్ మిలిటరీ బలమెంత?



న్యూఢిల్లీ: సిరియాలో జరిగిన దాడికి ప్రతీకారంగా.. ఇజ్రాయిల్‌పై ఇరాన్ క్షిపణులు, డ్రోన్లతో దాడి చేసిన విషయం తెలిసిందే. అయితే ఇరాన్, ఇజ్రాయిల్ సైనిక శక్తి ఎంతో తెలుసుకుందాం. భౌగోళికంగా ఇజ్రాయిల్ కన్నా ఇరాన్ చాలా పెద్దది. ఇరాన్ జనాభా సుమారు 9 కోట్లు ఉంటుంది. ఇజ్రాయిల్ కన్నా పది రెట్లు ఎక్కువ. కానీ ఇది ఆ దేశాన్ని సైనిక శక్తి విషయంలో బలంగా చూపించలేకపోతున్నది. మిస్సైళ్లు, డ్రోన్లపైనే ఎక్కువ ఇరాన్ తన పెట్టుబడులు పెట్టింది. ఆ దేశం వద్ద ఆయుధాలు చాలా ఉన్నాయి. ప్రాక్సీ వార్ కొనసాగిస్తున్న వారికి ఆయుధాలను సరఫరా చేస్తున్నది. యెమెన్‌లోని హౌతీలు, లెబనాన్‌లోని హిజ్‌బుల్లాలకు ఇరాన్ నుంచి ఆ ఆయుధాలు వెళ్తున్నాయి. అయితే ఆధునిక ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌తో పాటు ఫైటర్ జెట్స్ విషయంలో ఇరాన్ వెనుకబడి ఉన్నది. ఈ ప్రాంతంలో అభివృద్ధి కొనసాగించేందుకు ఇరాన్‌కు రష్యా సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఉక్రెయిన్‌తో రష్యా చేస్తున్న యుద్ధానికి పరోక్షంగా ఇరాన్ సహకరిస్తున్నది. ఆ దేశం తయారు చేసిన షాహిద్ డ్రోన్‌లను రష్యాన్లు ఎక్కువగా వినియోగిస్తున్నారు. ప్రస్తుతం రష్యానే ఆ డ్రోన్లను ఉత్పత్తి చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచంలోనే అత్యాధునిక వైమానిక రక్షణ క్షేత్రం ఇజ్రాయిల్ వద్ద ఉన్నది. ఐఐఎస్ఎస్ మిలిటరీ లెక్కల ప్రకారం.. ఇజ్రాయిల్ వద్ద 14 స్క్వాడ్రన్ల విమానాలు ఉన్నాయి. దాంట్లో ఎఫ్15, ఎఫ్16, ఎఫ్-35 జెట్ విమానాలు కూడా ఉన్నాయి. ప్రత్యర్థి లొకేషన్‌లోకి చొచ్చుకువచ్చి కచ్చితత్వంతో దాడులు చేయడం ఇజ్రాయిల్‌కు వెన్నతో పెట్టిన విద్య అని తెలుస్తోంది.

## చేప, ఏనుగు, గుర్రం దేనినైనా తినండి..

# ఎందుకు ఈ షో?



పాట్నా : జైలులో ఉండి, బెయిల్‌పై విడుదల అయినవారు ప్రధాని నరేంద్ర మోడీని జైలుకు పంపడం గురించి మాట్లాడుతున్నారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆదివారం విమర్శించారు. ఆర్‌జెడి ఎంపి, లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె మిషా భారతి ఇటీవల చేసిన ఒక వ్యాఖ్యకు రాజ్‌నాథ్ సింగ్ ఆ విధంగా ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఆర్‌జెడి నేత, లాలూ యాదవ్ కుమారుడు తేజస్వి యాదవ్ కూడా రాజ్‌నాథ్ సింగ్ విరుచుకుపడుతూ, ఒక వర్గం వోటర్లను మెప్పించేందుకు నవరాత్రి సమయంలో మాంసాహారం తీసుకుంటున్న దృశ్యాలను కొందరు నేతలు పోస్ట్ చేస్తున్నారని ఆరోపించారు. బీహార్ జముయి జిల్లాలో బిజెపి ఎన్నికల సభలో రాజ్‌నాథ్ ప్రసంగిస్తూ, 'నవరాత్రి సమయంలో మీరు చేప తింటున్నారు. మీరు ఏ సందేశం పంపాలని అనుకుంటున్నారు? మీరు కోరుకునేది ఏదైనా చేప, పంది, పావురం, ఏనుగు లేదా గుర్రం తినండి. షో చేయవలసినఅగత్యం ఏమి ఉంది? ఇది కేవలం వోట్ల కోసం. బుజ్జగింపు రాజకీయాల కోసం. దీని కారణంగా ఒక నిర్దిష్ట మతం ప్రజలు తమకు వోటు వేస్తారని వారు భావిస్తున్నారు. లాలూజీ అటువంటి వారి సంగతి చూడాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నా' అని అన్నారు. ఎన్‌డిఎ అభ్యర్థి, ఎల్‌జెపి (రామ్ విలాస్) నేత చిరాగ్ పాశ్వాన్ బావమరది అరుణ్ భారతికి మద్దతుగా ఆయన ప్రచారం చేశారు. తేజస్వి యాదవ్ చేప తింటున్నట్లుగా ఇటీవల విడుదలైన ఒక వీడియోను దృష్టిలో పెట్టుకుని రాజ్‌నాథ్ సింగ్ ఆ వ్యాఖ్యలు చేశారు.

## అయోధ్య రామయ్యకు సూర్య తిలకం..!

# ఆలయంలో దర్శన సేవల్లో మార్పులు..!

శ్రీరామనవమికి అయోధ్య నగరం ముస్తాబవుతున్నది. 500 సంవత్సరాల తర్వాత వేడుకలు జరుగుతుండడంతో ఘనంగా నిర్వహించేందుకు రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఏర్పాటు చేస్తున్నది. అయితే, శ్రీరామనవమి ఉత్సవం రోజున భక్తులు అపురూప ఘట్టాన్ని వీక్షించబోతున్నారు. బాల రాముడి నుదుటన సూర్య భగవానుడి కిరణాలు ప్రసరించనున్నాయి. ఈ నెల 17న మధ్యాహ్నం 12.16 గంటలకు దాదాపు ఐదు నిమిషాల ఈ అద్భుత దృశ్యం భక్తులను కనువిందు చేయనున్నది. ఈ మేరకు సాంకేతిక ఏర్పాట్లు చేస్తున్నట్లు రామాలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు. సోమవారం అయోధ్యకు చేరుకున్న ఆయన నవమి ఉత్సవాల జిల్లా అధికార యంత్రాంగంతో సమావేశం నిర్వహించనున్నారు. రామనవమికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సులభంగా రామ్‌లల్లా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ మాట్లాడుతూ.. 19వ తేదీ వరకు వీఐపీ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



శ్రీరామ నవమి రోజున రామ్‌లల్లా దర్శన సమయాలు మారుతాయన్నారు. బ్రహ్మ ముహూర్తంలో తెల్లవారు జామున 3.30 గంటల నుంచి మంగళ హారతి, అభిషేకం, అలంకరణ, దర్శనాలు ఉంటాయన్నారు. ఉదయం 5.00 గంటలకు శృంగార్ హారతి ఉంటుందని పేర్కొన్నారు. దర్శనాలు, పూజా కార్యక్రమాలు ఏకకాలంలో కొనసాగుతాయని.. నైవేద్యం సమర్పించే సమయంలో కొద్దిసేపు దర్శనాలను నిలిపివేయనున్నట్లు తెలిపారు. రాత్రి 11 గంటల వరకు దర్శనాలు ఉంటాయని.. పరిస్థితులకు అనుగుణంగా భోగ్, శయన హారతి ఉంటుందని చెప్పారు.

# భువనగిరి కోటపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం: రాజగోపాల్ రెడ్డి



హైదరాబాద్: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంపై ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన ట్వీట్టర్ లో ట్వీట్ చేశారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో అసెంబ్లీలు గెలిచామని, పార్లమెంటు కూడా గెలవబోతున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తమ్ముడికి ఒక అన్నగా తోడుగా ఉంటానని పేర్కొన్నారు. భువనగిరి కోటపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని చెప్పారు. భువనగిరి పార్లమెంట్ టికెట్‌ను కోమటి రెడ్డి కుటుంబం ఆశించిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ అధిష్ఠానం మాత్రం రేవంత్ రెడ్డి వర్గీయుడి పేరున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి వైపు మొగ్గు చూపింది. చామల కిరణ్ కుమార్ రెడ్డికి కోమటి రెడ్డి బ్రదర్స్ సహకరిస్తారా? లేదా అనేది రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. భువనగిరి పరిధిలో చామల ఎవరు పరిచయం లేకపోవడంతో పాటు బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అందరికి పరిచయం ఉండడంతో పాటు బిసి నేత కావడంతో గట్టి పోటినిచ్చే అవకాశం ఉంది. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా రాజగోపాల్ రెడ్డి ఇంటికి వెళ్లి భువనగిరి స్థానం గెలుపుపై కీలక సమావేశం నిర్వహించారు. రాజగోపాల్ రెడ్డి ట్వీట్‌తో రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

# బిఆర్ఎస్‌లో మాకు ఓనర్‌షిప్ ఇవ్వలేదు: కడియం



హైదరాబాద్: స్టేషన్ ఘన్‌పూర్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ చేరిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కంపెనీలో పని చేసే కార్మికులుగానే గుర్తించారని, పార్ట్‌నర్స్ అనే ఫీలింగ్ ఎప్పుడు కలగలేదన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఎప్పుడు ఓనర్ షిప్ రాకపోవడంతో మనసు పెట్టి పెట్టి పని చేయడం కష్టమైందన్నారు. తమ అభిప్రాయాలను కెసిఆర్ ఎప్పుడు లైట్ తీసుకునేవారని, ఆయనకు ఎం తెలుసునని అడిగారు.

# ఆ బాలిక అందరికీ ఆదర్శం: సమంత




హైదరాబాద్: టాలీవుడ్ హీరోయిన్ సమంత బాలీవుడ్‌లో దూసుకెళ్తోంది. ప్రస్తుతం సిటాడెల్ వెబ్ సిరీస్ ఇండియన్ వర్షన్‌లో హీరో వరుణ్ ధావన్‌తో ఆమె నటించనుంది. గత సంవత్సరం శాకుంతలం, ఖుషి సినిమాలో నటించి మంచి పేరు తెచ్చుకుంది. ఆమె మయోసైటిస్ వ్యాధి బారిన పడడంతో కొన్ని నెలల పాటు విశ్రాంతి తీసుకుంది. ఆమె తన ఇన్ స్టాగ్రామ్‌లో ఇంటర్ విద్యార్థినిని ప్రశంసించింది. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాకు చెందిన నిర్మలను మెచ్చుకుంది. ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాలలో కెజిబివి విద్యార్థినికి ఎస్ నిర్మలకు బైపిసిలో 440 మార్కులకు గాను 421 మార్కులు సాధించి టాప్ ర్యాంకర్‌గా నిలిచారు. బాల్యం వివాహం నుంచి తప్పించుకొని మళ్లీ మరి లక్ష్యాన్ని ఎంచుకుంది.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com